


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

విశాఖపోర్టులో 25వేల కిలోల డ్రగ్సును సీబీఐ స్వాధీనం చేసుకోవడం షాక్‌కు గురిచేసింది. డ్రగ్స్ స్వాధీనంలో ఏపీ పోలీసులు, పోర్టు అధికారులు సహకరించకపోవడంతో ఇందులో అధికారపక్షం హస్తం కనిపిస్తోంది. రాష్ట్రంలోకి ఇంత భారీ స్థాయిలో డ్రగ్స్ రావడంపై విచారణ జరగాలి. వచ్చే ఎన్నికల కోసమే వైసీపీ అధిష్ఠానం డ్రగ్సును తెచ్చినట్లు తెలుస్తోంది. గత ఐదేళ్లలో ఏపీ డ్రగ్స్ క్యాపిటల్‌గా మారిపోయింది. మన యువత భవిష్యత్తు తీవ్ర ప్రమాదంలో పడింది.

- నారా చంద్రబాబునాయుడు

డ్రగ్స్ మాఫియా కేరాఫ్ అడ్రస్ తాడేపల్లి ప్యాలెస్సే - యువనేత లోకేష్ 3

ఆరోగ్యశ్రీకి కాసుల్లేవు.. సొంత కాంట్రాక్టర్లకు వేలాది కోట్లు : ఆలపాటి 7

జగన్‌రెడ్డి 'నా' అన్నాడంటే.. వారు నాశనమే: మాణిక్యరావు 7

## జగన్ లూటీ

# 8 లక్షల కోట్లు

- తప్పుడు ఆరోపణలతో పుస్తకం విడుదల
- ఎన్నికలకు ముందు తన 'విధ్వంసం' నుంచి ప్రజల దృష్టి మరలించే కుట్ర
- జగన్ దోపిడీ వివరాలను వెల్లడించిన తెదేపా
- అవినీతి సీఎంల్లో జగన్ నెంబర్ వన్ ◆ ఊరికో ప్యాలెస్ ఉన్న జగన్ పేదవాడా
- అసత్యాల పుస్తకం పేజీల సంఖ్యపై కూడా సజ్జల అబద్ధాలు
- తమ ఆరోపణల్లో వాస్తవం లేదనటానికి ఆయన మాటలే సాక్ష్యం
- జగన్ శిబిరం కుట్రపై ధ్వజమెత్తిన తెదేపా నేత ఆనందబాబు

2



### ఇద్దరి కోసం ఇన్ని రాజమహళ్లా? జగన్‌రెడ్డి పేదవాడా? దోపిడీదారుడా?



23 ఎకరాల్లో 60 గదులతో బెంగుళూరు ప్యాలెస్



జూబిలీహిల్స్‌లో ఉన్న లోటస్‌పాండ్



తాడేపల్లి ప్యాలెస్

2004లో ఇల్లు అమ్ముకునే స్థితిలో ఉన్న జగన్‌రెడ్డి కుటుంబానికి ఇంతలోనే లక్షలకోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి? పేద వాళ్లను లూటీ చేసి కాదా?

67 కౌంట్‌డౌన్ **కామెంట్రీ**



అబద్ధాల హామీలివ్వడమే కాదు, హామీల అమలుపైనా జగన్ అబద్ధాలు చెప్తున్నాడంటూ విపక్ష తెదేపా బ్రహ్మాస్త్రాన్నే సంధించింది. యువనేత లోకేష్ విడుదల చేసిన 'వీడియో' వైకాపా బండారాన్ని బట్టబయలు చేస్తూ వైరలవుతోంది.

లోకనేత సంధించెను
విశ్వమిత్ర బ్రహ్మాస్త్రం!
బట్టబయలె వైసీపీ
అబద్ధాల బాగోతం!

ఒకటి కాదు రెండు కాదు
వందలాది హామీలు!
దొరికినావు అడ్డంగా..
క్షమించరుగ జనాలు!!

వైసీపీ మ్యానిఫెస్టో
మోసగాళ్ల కనికట్టు!
సిద్ధమయ్యె జనాలింక
కీలెరిగి వాతపెట్టు!!

పుణ్యాలు.. పాపాలను
లెక్కదేల్చ వచ్చెకాలం..!
వైకాపా అంతుచూడ...
ఓటెత్తును రాష్ట్రజనం!!

-మహాదేవ

## విశాఖ తీరంలో డ్రగ్స్ కలకలం

- 25వేల కిలోల నిషిద్ధ మాదకద్రవ్యాలు పట్టివేత

3

### విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో వైసీపీ హస్తం: చంద్రబాబు

## ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్ట్

మద్యం పాలసీ కేసులో అదుపులోకి తీసుకున్న ఈడీ
సుప్రీం కోర్టును ఆశ్రయించిన ఆప్ అధినేత

6

## జగన్ పాలన మొత్తం దోపిడీల పర్వమే

- చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రభవిష్యత్తు బాగుంటుంది
- బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు భువనేశ్వరి పిలుపు

- వివరాలు 5 పేజీలో..



## దేవాన్ష్‌కు దేవదేవుని ఆశీస్సులు



పుట్టినరోజున వెంకన్న సన్నిధిలో పూజలు ◆ నిత్యాన్నదానానికి రూ. 38 లక్షల విరాళం

4

## మహా గ్రంధిసాంగుడు!



- అవినీతికి అతనే బ్రాండ్ అంబాసిడర్
- ఆక్వా సాగుకు శ్రీనివాస్ వైరస్
- ఖాళీ భూములను దిగమింగిన వైనం
- భారీగా అక్రమాస్తుల సంపాదన

- వివరాలు 8 పేజీలో..

### చంద్రబాబు, పవన్

# భేటీ

అభ్యర్థుల ప్రకటన, ప్రచార వ్యూహంపై చర్చ



5

చైతన్యరథం

## రోడ్లు బాగాలేవన్న వ్యక్తిపై
# వైసీపీ ఎమ్మెల్యే తిట్లపురాణం

అనకాపల్లి: అధికారంలో ఉన్నాం కాబట్టి ఏం చేసినా చెల్లుతుందనుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేలు నోటికి కాస్త గట్టిగానే పని చెబుతున్నారు. తాజాగా అనకాపల్లి జిల్లా యలమంచిలి వైసీపీ ఎమ్మెల్యే కన్నబాబు నోటి దురుసు ప్రదర్శించారు. దీనికి సంబంధించిన ఆడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఓ వ్యక్తి తమ ప్రాంతంలో రోడ్ల పరిస్థితి మరీ దారుణంగా ఉందని.. కనీసం పట్టించుకోరా? అంటూ ఎమ్మెల్యే కన్నబాబును ఫోన్ చేసి మరీ నిలదీశాడు. అలాగే కొన్ని చోట్ల రోడ్లు సగమే వేసి మధ్యలో ఆపేస్తున్నారని ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశాడు. దీనికి ఎమ్మెల్యే నుంచి దారుణమైన స్పందన వచ్చింది. సగంలో రోడ్లు వేసి ఆపేస్తున్నారని నాకు తెలియదా ఏమిటి? చెప్పడానికి నువ్వు ఎవడివి..ముందు ఫోన్ పెట్టు అంటూ బూతులు తిడుతూ పెద్ద ఎత్తున ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యే దురుసు సమాధానం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సమస్యపై నిలదీస్తే ఎమ్మెల్యే కన్నబాబు వ్యవహరించిన తీరుపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. ఎమ్మెల్యే కన్నబాబుకు నోరు మాత్రమే కాదు.. చేయి దురుసు కూడా కాస్త ఎక్కువే. గతంలో గడగడపకు కార్యక్రమంలో సొంత పార్టీ నేతలే ఆయనను అడ్డుకున్నారు. అడ్డుకున్న వారిపైకి ఆగ్రహంతో దూసుకెళు తుండగా.. ఆయన పీఏ నవీన్‌వర్మ వారించేందుకు యత్నించారు. వెంటనే నవీన్ వర్మ చెంపను కన్నబాబు ఛెళ్లుమనిపించారు. ఇక మరోసారి ఏకంగా ఓ విద్యార్థి పైకే దూసుకెళ్లారు. ఇది కూడా అనకాపల్లి మండలం మునగపాక మండలం నాగులాపల్లిలో గడపగడపకు కార్యక్రమం నిర్వహిస్తున్నప్పుడే జరిగింది. ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించిన సమయంలో శంకర్ అనే వ్యక్తి ఇంటి దగ్గరకు వెళ్లగా.. ఆయన కుమారుడు తాను ఐటీఐ పూర్తి చేశానని తనకు విద్యాదీవెన రాలేదని తెలిపాడు. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే సదరు విద్యార్థిని కొట్టినంత పని చేశారు.

### అంబటి అనుచరుడి గోడౌన్‌లో చీరలు స్వాధీనం

పల్నాడు: మంత్రి అంబటి రాంబాబు పోటీ చేస్తున్న సత్తెనపల్లిలో ఓటర్లకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన చీరలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఓ గోడౌన్‌లో నిల్వచేసిన ఐదు వేలకు పైగా చీరలను గురువారం స్వాధీనం చేసుకున్నారు. వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబు అనుచరుడు భవిరిశెట్టి సుబ్రహ్మణ్యంకు చెందిన గోడౌన్‌లో ఈ చీరలు స్వాధీనం చేసుకున్నారు.

# అంబటికి షాక్
## సత్తెనపల్లి వైసీపీలో రాజీనామాలు

పల్నాడు: పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో మంత్రి అంబటి రాంబాబుకు షాక్ తగిలింది. కట్టావారిపాలెం సర్పంచ్ పార్వతి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు అనూరాధ, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మదమంచి రాంబాబులు వైసీపీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. వైసీపీ కోసం 4 ఎకరాలు సొంత భూమి అమ్ముకున్నానని తెలిపారు. వైసీపీలో తనకు ప్రాధాన్యత లేదన్నారు. పదవి ఉన్నా కూడా తాను సామాన్య కార్యకర్తగానే ఉన్నానని తెలిపారు. సత్తెనపల్లిలో మంత్రి అంబటి రాంబాబుకు వ్యతిరేకంగా ఈ ఏడాది జనవరిలో అసమ్మతి వర్గం సమావేశాలు నిర్వహించింది. మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వర రెడ్డి ఇంట్లో అసమ్మతి నాయకులు సమావేశమయ్యారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే సీటును స్థానికులకు ఇవ్వాలన్నారు. సత్తెనపల్లిలో అంబటి పేరు వినపడకూడదని.. అంబటికి సీటు ఇస్తే రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో అంబటి పోటీచేస్తే ఓడిస్తామని స్పష్టంచేశారు.వైసీపీ కోసం కష్టపడ్డ అందరినీ అంబటి రాంబాబు ఇబ్బంది పెట్టారని అసమ్మతి నేతలు వాపోయారు. అంబటి వద్దు, జగన్ ముద్దు అంటూ నినాదాలు చేశారు. స్టెప్పు లేసిన మంత్రి అంబటి రాంబాబు సంబరాల రాంబాబుగా మారిపోయారని, అలాంటి మంత్రి తమకు వద్దు అని ప్రత్యర్థి వర్గం డిమాండ్ చేస్తుండటం గమనార్హం.

## వాలంటీర్లపై వేటు

అమరావతి: కోడ్ ఉల్లంఘించి వైసీపీ తరఫున ప్రచారం చేస్తున్న పలువురు వాలంటీర్లపై అధికారులు వేటువేశారు. రాజమహేంద్రవరం పరిధిలో 22మంది వాలంటీర్లపై వేటు పడింది. వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారని ఇటీవల టీడీపీ ఫిర్యాదు మేరకు 22మంది వాలంటీర్లను సస్పెండ్ చేస్తూ రిటర్నింగ్ అధికారి ఆదేశాలు జారీ చేశారు.

ప్రకాశం జిల్లా పొదిలి మండలంలో ముగ్గురు వాలంటీర్లను విధుల నుండి తొలగించారు. వైసీపీ ప్రచారంలో పాల్గొన్నందుకు ముగ్గురిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఎంపీడీవో గౌసియా బేగం వెల్లడించారు.

కృష్ణా జిల్లా మచిలీపట్నంలో వైసీపీ అభ్యర్థి పేర్ని కిట్టు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్లపై వేటుపడింది. ఆరుగురు వాలంటీర్లను విధుల నుంచి తొలగించినట్లు ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు.

కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో వైసీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న 11 మంది వలంటీర్లను విధుల నుంచి తొలగించారు.

# విశాఖ తీరంలో డ్రగ్స్ కలకలం

- 25వేల కిలోల నిషిద్ధ మాదకద్రవ్యాలు పట్టివేత
- బ్రెజిల్ నుంచి జర్మనీ మీదుగా భారత్ వచ్చిన కంటైనర్
- సీబీఐకి సమాచారం అందించిన ఇంటర్ పోల్




విశాఖపట్టణం: విశాఖపట్నం తీరంలో డ్రగ్స్ కలకలం రేగింది. విశాఖపట్టణం షిప్పింగ్ యార్డ్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. 25 వేల కిలోల డ్రగ్స్‌ను కస్టమ్స్, సీబీఐ అధికారులు కలిసి సీజ్ చేశారు. వారి నుంచి వెయ్యి బ్యాగులను సీజ్ చేశారు. ఒక్కో బ్యాగుల్లో 25 కిలోల డ్రగ్స్ ఉన్నాయి. ఈ డ్రగ్స్ విలువ కొన్ని వేల కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ కంటైనర్ జర్మనీలోని హ్యాంబర్గ్ మీదుగా ఈ నెల 16న విశాఖ వచ్చినట్టు గుర్తించారు. ఈ కంటైనర్ భారత్ చేరుకున్న నేపథ్యంలో, ఇంటర్ పోల్ నుంచి ఢిల్లీ సీబీఐ కార్యాలయానికి సమాచారం అందింది. వెంటనే ఢిల్లీ సీబీఐ కార్యాలయం.. విశాఖ సీబీఐ, కస్టమ్స్ అధికారుల ను అప్రమత్తం చేసింది. ఈ నెల 19న నార్కొటిక్స్ అధికారులతో వచ్చి కంటైనర్ ను పరీక్షించిన సీబీఐ... అందులో ఉన్నది నిషిద్ధ మాదకద్రవ్యాలు అని నిర్ధారించుకుంది. 25కిలోల చొప్పున వెయ్యి బ్యాగులు ఉన్నట్టు గుర్తించారు. ఆపరేషన్ గరుడ పేరిట నిర్వహించిన స్పెషల్ ఆపరేషన్‌లో ఈ డ్రగ్స్ పట్టుకున్నారు. కాగా, ఈ డ్రగ్స్ ఓ ప్రైవేట్ ఆక్వా కంపెనీ పేరిట భారత్ కు వచ్చినట్టు సమాచారం అందుతోంది.

## డ్రగ్స్ మాఫియా కేరాఫ్ అడ్రస్ తాడేపల్లి ప్యాలెస్సే

- చివరిఘడియల్లో బరితెగిస్తున్న వైసీపీ డ్రగ్స్ మాఫియా
- బద్దలవుతున్న జగన్ గ్యాంగ్ పాపాల పుట్టలు
- విశాఖను డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చిన జగన్
- విశాఖలో భారీగా డ్రగ్స్ స్వాధీనంపై స్పందించిన యువనేత లోకేష్



అమరావతి(చైతన్యరథం):విశాఖతీరంలో భారీగా డ్రగ్స్ పట్టుబడటంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జగన్ ముఠా పాపాల పుట్ట ఒక్కొక్కటిగా బద్ధలవుతోందన్నారు. ఇక ఎలాగూ అధికారంలోకి రావడం అసాధ్యమని తేలిపోవడంతో ఆఖరి ఘడియల్లో వైసీపీ చీకటి మాఫియాలు జాక్‌పాట్‌లు కొట్టే పనిలో నిమగ్నమయ్యాయని ధ్వజమెత్తారు. విశాఖ తీరంలో బ్రెజిల్ నుంచి తరలిస్తున్న 25వేల కిలోల డ్రగ్స్ పట్టుబడ్డాయన్న వార్త తనను కలవరానికి గురిచేసిందన్నారు. విశాఖలోని ఓ ప్రైవేట్ కంపెనీ పేరుతో ఈ డ్రగ్స్ దిగుమతి చేసుకున్నారంటే జె-గ్యాంగ్ ఎంత బరితెగిస్తోందో అర్థంచేసుకోవచ్చు అన్నారు. ఈభారీ డ్రగ్స్ మాఫియాకు కేరాఫ్ అడ్రస్ నూటికి నూరుపాళ్లు తాడేపల్లి ప్యాలెస్. గతంలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి బినామీకి చెందిన ఓడబ్బా కంపెనీ (ఆషీ ట్రేడింగ్ కంపెనీ, విజయవాడ) పేరుతో వచ్చిన రూ.21వేలకోట్ల విలువైన డ్రగ్స్‌ను ముంద్రా పోర్టులో స్వాధీనం చేసుకోగా, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాడేపల్లి ప్యాలెస్ కనుసన్నల్లోనే డ్రగ్స్,గంజాయి మాఫియాలు చెలరేగిపోతున్నాయని తెలుగుదేశం పార్టీ ఎప్పటినుంచో ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఈ చీకటి వ్యవహారాలను బయటపెట్టామన్న అక్కసుతోనే గతంలో వైసీపీ మూకలు టీడీపీ కేంద్ర కార్యాలయంపై కూడా దాడికితెగబడ్డాయి. విశాఖను రాజధాని చేయడం దేవుడెరుగు... డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చావు కదా జగన్ అని లోకేష్ దుయ్యబట్టారు.

**రెండేళ్ల కిందటే చెప్పా:**
బ్రెజిల్‌లో వైసీపీ నేతల చీకటివ్యాపారాలు గురించి తాను రెండేళ్ల కిందటే చెప్పానని లోకేష్ అన్నారు. ఇప్పుడు అదేనిజమయిందన్నారు. అప్పుడు తాను మాట్లాడిన వీడియోను లోకేష్ విడుదల చేశారు.

## విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో
## వైసీపీ హస్తం: చంద్రబాబు

**ఇంత భారీస్థాయిలో డ్రగ్స్ పట్టుబడటంపై విస్మయం**

**రాష్ట్రాన్ని డ్రగ్స్ రాజధానిగా మార్చారని ఆగ్రహం**



అమరావతి (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం ఏపీని డ్రగ్స్ రాజధానిగా మార్చిందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ పోర్టులో 25వేల కిలోల డ్రగ్స్ స్వాధీనంపై చంద్రబాబు విస్మయం వ్యక్తం చేశారు. విశాఖ పోర్టులో సీబీఐ 25, 000 కిలోల డ్రగ్స్‌ని సీబీఐ స్వాధీనం చేసుకోవడం తనను షాక్ కు గురిచేసిందన్నారు. డ్రగ్స్ స్వాధీనంలో ఏపీ పోలీసులు, పోర్టు అధికారులు సహకరించకపోవడం చూస్తుంటే ఈ వ్యవహారంలో అధికార పక్షం హస్తం ఉన్నట్లుగా కనిపిస్తోందన్నారు. ఇంత భారీ స్థాయిలో డ్రగ్స్ రాష్ట్రంలోకి రావడంపై విచారణ జరగాలన్నారు. వచ్చే ఎన్నిక కోసమే వైసీపీ అధిష్టానం డ్రగ్స్‌ను తెచ్చినట్లు తెలుస్తోంది. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ క్యాపిటల్‌గా మారిపోయింది. మన యువత భవిష్యత్తు తీవ్ర ప్రమాదంలో పడింది. ఈ సమస్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

# ఓటమి ఖాయమనే ప్రలోభాల ఎర!

- ప్రభుత్వ సలహాదారు సాంబశివారెడ్డిపై ఈసీ చర్యలు తీసుకోవాలి
- వాచీలు తరలించిన గన్‌మ్యాన్‌ను సస్పెండ్ చేయాలి
- టీడీపీ నేత వర్ల రామయ్య డిమాండ్



అనంతపురం(చైతన్యరథం): కొద్దిరోజుల్లో జరగబోయే ఎన్నికల్లో ఓటమి ఖాయమని తేలిపోవడంతో జగన్ నేతృత్వంలోని వైసీపీ మూకలు అడ్డగోలు చర్యలకు తెగబడుతున్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. బెంగళూరు నుంచి అనంతపురానికి భారీగా వాచీలు తరలిస్తున్న వైసీపీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భర్త, రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖ సలహాదారు సాంబశివారెడ్డి గన్‌మ్యాన్ పై కర్నాటకలోని బాగేపల్లి పోలీసులు కేసు నమోదుచేశారన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డితో సహా 50మందికి పైగా ఉన్న సలహాదారులకు ఏమాత్రం నైతికత ఉన్నా ఎన్నికల కోడ్ వచ్చిన వెంటనే తమ పదవులకు హుందాగా రాజీనామా చేసి ఉండాల్సిందన్నారు. పదవులను వదలకపోగా నిస్సిగ్గుగా ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు పూనుకోవడం జె-గ్యాంగ్ బరితెగింపునకు నిదర్శనమని దుయ్యబట్టారు. అనంతపురం ఎస్పీ తక్షణమే స్పందించి సంబంధిత గన్‌మ్యాన్ ను సస్పెండ్ చేయాలి. ఎన్నికల వేళ ప్రలోభాలకు తెరలేపిన సాంబశివారెడ్డిపై తక్షణమే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి. ఎన్నికల కోడ్ వచ్చినా నిస్సిగ్గుగా పదవుల్లో కొనసాగుతున్న సజ్జలతో సలహాదారులంతా వెంటనే పదవులనుంచి స్వచ్ఛందంగా వైదొలగాలి. లేదా ఎన్నికల కమిషన్ వారిని పదవులనుంచి తప్పించి నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా చూడాలని వర్ల కోరారు.

### బెంగళూరుకు వాచీల తరలింపు
#### వైసీపీ ఎమ్మెల్యే గన్‌మ్యాన్‌పై కేసు

బెంగళూరు: బెంగళూరు నుంచి అనంతపురానికి వాచీల తరలిస్తున్న శింగనమల వైసీపీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భర్త గన్‌మ్యాన్‌పై కర్ణాటక బాగేపల్లి పీఎస్‌లో కేసు నమోదయింది. ఎమ్మెల్యే భర్త సాంబశివారెడ్డి గన్‌మ్యాన్ నాగేంద్ర కారులో వాచీలు తరలిస్తున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం రాష్ట్ర విద్యాశాఖ సలహాదారుగా ఆలూరు సాంబశివారెడ్డి వ్యవహరిస్తున్నారు.



# దేవాన్ష్‌కు దేవదేవుని ఆశీస్సులు

- పుట్టినరోజున తిరుమల శ్రీవారి సన్నిధిలో పూజలు
- పాల్గొన్న భువనేశ్వరి, లోకేష్, బ్రాహ్మణి
- నిత్యాన్నదానానికి రూ. 38 లక్షల విరాళం

తిరుమల: తమ ఇంటిలో జరిగే ఏ శుభకార్యమైనా ఇలవేల్పు వెంకన్న వద్ద నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కుటుంబం... దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలను తిరుమలలో జరుపుకుంది. గురువారం దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా దేవాన్ష్‌తో కలిసి నాయనమ్మ నారా భువనేశ్వరి, నాన్న లోకేష్, అమ్మ బ్రాహ్మణి, ఇతర కుటుంబ సభ్యులు తిరుమల వెంకన్నను దర్శించుకున్నారు. దేవాన్ష్ పుట్టిన రోజును పురస్కరించుకుని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రానికి అన్నదానం నిమిత్తం రూ.38 లక్షల విరాళాన్ని అందించారు. గురువారం ఉదయం అన్న వితరణ అనంతరం భక్తులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అన్నప్రసాద వంటశాలను సందర్శించి అన్నదాన వివరాలను వాకబు చేశారు. ఏటా దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా తిరుమల సన్నిధిలో ఒక్కరోజు అన్నవితరణ చేయడం ఆనవాయితీగా వస్తోంది.













## గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కాలి

*జగన్‌పై చంద్రబాబు ఫైర్*

***99 శాతం అమలు కాదు 99 హామీలపై ప్రజలను ఏమార్చాడని విమర్శ***



అమరావతి (చైతన్యరథం): ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశామంటున్న జగన్ మాటలు బూటకమని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ప్రతిపక్ష నేతగా నాడు జగన్ ఇచ్చిన 99 హామీలను ప్రస్తావిస్తూ వాటి అమలుపై ఎక్స్ వేదికగా చంద్రబాబు నిలదీశారు. మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్న జగన్ రెడ్డి తన గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కాలని డిమాండ్ చేశారు. 99 శాతం అమలు చేయటం కాదు.. 99 హామీలపై జనాన్ని ఏమార్చాడు. 5 ఏళ్ల పదవీ కాలాన్ని విధ్వంసాలకు, కక్షా రాజకీయాలకు, దోపిడీకి వెచ్చించిన ఏకైక సీఎం జగన్ రెడ్డి.

99 శాతం హామీల అమలు అనే జగన్ మాట బూటకం...విశ్వసనీయతపై అతని కబుర్లు అతిపెద్ద నాటకం! మళ్లీ ప్రజలను మోసం చేయడానికి వస్తున్న నువ్వు... ముందు నీ గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కు జగన్! అంటూ చంద్రబాబు ట్వీట్. అంతకుముందు ఇదే విషయమై నారా లోకేష్ పోస్ట్ చేసిన వీడియోను చంద్రబాబు రీ పోస్ట్ చేశారు.

## పరదాలుండగా నీకేంటి సిగ్గు

- హామీలు విస్మరించి ఏ ముఖం పెట్టుకుని జనంలోకి వెళతావ్
- జగన్‌ను ఎద్దేవా చేసిన లోకేష్

అమరావతి(చైతన్యరథం): జగన్ ఇచ్చిన 99 హామీలలో ఏ ఒక్కటీ నెరవేర్చ లేదంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. 99శాతం హామీలు అమలు చేశానంటున్న జగన్ మాటలు పచ్చి అబద్ధాలని ఎక్స్ వేదికగా లోకేష్ స్పష్టం చేశారు. గత ఎన్నికల ప్రచారంలో జగన్ ఇచ్చిన హామీలకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్‌ను పోస్ట్‌లో లోకేష్ పొందు పరిచారు. 'జగన్‌రెడ్డి 99 మోసాలు.. ఏమార్చిన 99 హామీలు' అంటూ లోకేశ్ ఈ వీడియోను పోస్ట్ చేశారు. దీనికి 'హామీలు నెరవేర్చి ఓట్లు అడగడానికి వస్తా అన్నావ్.. ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్తావ్ జగన్. అయినా పరదాలు ఉండగా నీకేంటి సిగ్గు!' అంటూ లోకేశ్ ఎద్దేవా చేశారు.

## టీడీపీ జాతీయ కార్యాలయంలో ఘనంగా నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు



అమరావతి(చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మనువడు నారా దేవాన్ష్ పుట్టిన రోజు వేడుకలు గురువారం పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ... దేవాన్ష్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. దేవాన్ష్ అంటే చంద్రబాబు నాయుడుకి, బాలకృష్ణకి ఎంతో ఇష్టమన్నారు. ప్రతి ఏటా దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా నారా లోకేష్ దంపతులు తిరుమలలో అన్నదానం చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామ కృష్ణ, రాష్ట్ర అధికార ప్రతినిధులు నాగూల్ మీరా, పిల్లి మాణిక్యరావు, పాతర్ల రమేష్, టీటీడీ బోర్డు మాజీ మెంబర్ ఏవీ రమణ, పార్టీ కేంద్ర కార్యాలయ రిసెప్షన్ ఇన్‌చార్జ్ హాజీ హసన్ భాషా,మునిరత్నం నాయుడు, ఉయ్యూరు వెంకటేశ్వరరావు, బొల్లా పిచ్చయ్య, షేక్ సిద్దా, నాని, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జగన్ పాలన మొత్తం దోపిడీల పర్వమే

- వైసీపీ నేతలకు ఏది కనిపించినా దోచేస్తున్నారు
- ప్రతి రోజు మీ పొలాలు, స్థలాలు ఉన్నాయో లేదో చూసుకోండి
- చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రభవిష్యత్తు బాగుంటుంది
- బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు భువనేశ్వరి పిలుపు

బద్వేల్, పోరుమామిళ్ల: జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన మొత్తం దోపిడీల పర్వంగా కొనసాగిందే తప్ప, సామాన్యులకు ప్రయోజనం కలిగించే పనులేవీ వైసీపీ ప్రభుత్వం చేయలేదని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి అన్నారు. కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం, పోరుమామిళ్లలో చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో గుండెపోటుతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి గురువారం పరామర్శించారు.

పరామర్శల అనంతరం పోరు మామిళ్ల ప్రజలతో భువనేశ్వరి మాట్లాడుతూ... వైసీపీ పాలనలో కల్తీ మద్యం, ఇసుక దోపిడీ, భూ కబ్జాలు, గంజాయి, డ్రగ్స్, మహిళలపై దాడుల్లో ఏపీని భారత దేశంలోనే జగన్మోహన్‌రెడ్డి మొదటిస్థానంలో నిలబెట్టాడని విమర్శించారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీని నిలబెట్టారు. టీడీపీ పాలనలో ఏపీకి పెట్టుబడులు భారీగా వచ్చాయి. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చాయి.

గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో ఒక్క పెట్టు బడి కూడా రాలేదు.. ఒక్క కంపెనీ కూడా రాలేదు. యువత నిరుద్యోగ సమస్యతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టీడీపీ ప్రభుత్వం తెచ్చిన కంపెనీలన్నీ వైసీపీ పాలనలో పక్కనున్న రాష్ట్రాలకు తరలి వెళ్లిపోయాయి. ఏపీకి రాజధాని లేకుండాచేసి వైసీపీ ప్రభుత్వం రాష్ట్రం పరువు తీసింది.

## తెలంగాణను తలదన్నేది

గత ఎన్నికల్లో టీడీపీ గెలిచి ఐదేళ్లు మన ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నట్లయితే ఏపీ రూపురేఖలు తెలంగాణను తలదన్నేలా మారేవి. తెలంగాణ నేడు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కారణం చంద్రబాబు ముందు చూపుతో తెచ్చిన కంపెనీలే. నేడు తెలంగాణలో స్థిరపడిన ఐటీ ఉద్యోగులు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో బయటకు వచ్చి చంద్రబాబుకు మద్దతుగా నిలిచారు. రాష్ట్రానికి మేలు చేస్తారని, ప్రజల్లో బలంగా నిలిచిపోతారనే కుట్రతోనే చంద్రబాబును వైసీపీ ప్రభుత్వం అక్రమంగా జైల్లో పెట్టింది. ఒక్క కేసును కూడా నేటికీ నిరూపించలేకపోయారు.

## కార్యకర్తలే రథసారథులు

గత ఐదేళ్లలో రాష్ట్రంలో జరిగిన అనేక దారుణాలను టీడీపీ నేతలు, కార్యకర్తలు సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. వారిపై వైసీపీ ప్రభుత్వం అనేక కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టింది. వందలాది టీడీపీ కార్యకర్తలను దారుణంగా చంపి పొట్టనపెట్టుకుంది. పార్టీకోసం ప్రాణాలర్పించిన కార్యకర్తలందరికీ నాజోహార్లు. తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలే రథ సారథులు.. నా ధైర్యం కూడా అదే.పార్టీ కార్యకర్తలు రక్షణగా ఉన్నారనే ధైర్యంతోనే నేను అనేక కార్యక్రమాలు చేస్తున్నాను. బయటకు వచ్చి ధైర్యంగా తిరగగలుగుతున్నాను. రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన ఎన్నికలు. దీనికి ప్రతి కార్యకర్త, నాయకుడు సంసిద్ధంగా ఉండాలి. వైసీపీ చేసే అరాచకాలను ధైర్యంగా తిప్పికొట్టి, 2024ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో దుర్మార్గుల పాలనను అంతం చేయాలి. రాష్ట్ర ప్రజలు ప్రతి రోజు మీఓటుజాబితాలో ఉందో,లేదో సరిచూసు కోవాలి. అదేవిధంగా మీకు సంబంధించిన స్థలాలు, పొలాలు కూడా ఉన్నాయా,లేదా చూసుకోవాలి. వైసీపీ నాయకులు తమకు ఏది కనిపిస్తే దాన్ని ఇష్టారీతిన దోచుకుంటున్నారు.. అడిగితే దాడులు చేస్తున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర భవిష్యత్తు.. భావితరాల భవిష్యత్తు బాగుంటుంది.చంద్రబాబు సీఎం అయితే సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తారు. సంక్షేమంతో పాటు భవిష్యత్తుకు కూడా గ్యారెంటీ ఉంటుందనే విషయాన్ని రాష్ట్ర ప్రజలంతా గుర్తుపెట్టుకోవాలని భువనేశ్వరి అన్నారు.



# చంద్రబాబు, పవన్ భేటీ

### అభ్యర్థుల ప్రకటన, ప్రచార వ్యూహంపై చర్చ



హైదరాబాద్: ఎన్డీయే భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ గురువారం హైదరాబాదులో సమావేశమయ్యారు. చంద్రబాబు నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా పొత్తుకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఇప్పటికే టీడీపీ, జనసేన పలువురు అభ్యర్థులతో జాబితాలు ప్రకటిం చాయి. మిగిలిన అభ్యర్థులు, వారి స్థానాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ చర్చించారు. వీలైనంత త్వరగా మిగిలిన అభ్యర్థులను ప్రకటించి, ఎన్నికల ప్రచారం మొదలుపెట్టాలని ఇరువురు నిర్ణయించారు. ఎన్నికలు 50 రోజుల్లో ఉన్నందున సాధ్యమైనంత బలంగా ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో అనుసరించాల్సిన ఉమ్మడి ప్రచార వ్యూహంపై చంద్రబాబు, పవన్ సమాలో చనలు జరిపారు. మరిన్ని ప్రజాగళం సభలు నిర్వహించడంపై కూడా ఈ భేటీలో చర్చించారు. పొత్తులో భాగంగా ఏపీలో టీడీపీ 144 అసెంబ్లీ స్థానాలు, 17 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తోంది. జనసేన 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తోంది. మిగిలిన 6 ఎంపీ స్థానాలు, 10 అసెంబ్లీ స్థానాలు బీజేపీకి కేటాయించారు. టీడీపీ ఇప్పటికే 128 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా 16 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

# రేపు టీడీపీ అభ్యర్థులకు వర్క్‌షాప్

### హాజరుకానున్న చంద్రబాబు

అమరావతి: టీడీపీ లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులకు ఈనెల 23న విజయవాడలో వర్క్ షాప్ నిర్వహించనున్నారు. పోల్ మేనేజ్‌మెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ వర్క్‌షాప్‌లో అవగాహన కల్పిస్తారు. విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ అధినేత చంద్రబాబు హాజరవుతారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమం జరుగుతుంది. అభ్యర్థులతో పాటు ప్రతి నియోజకవర్గానికి సంబంధించి వారు ఇప్పటికే నియమించుకున్న అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, పొలిటికల్ మేనేజర్, మీడియా మేనేజర్, సోషల్ మీడియా మేనేజర్లను కార్యశాలకు పిలిచారు. రాబోయే రెండు నెలల ఎన్నికల కార్యాచరణ, పోల్ మేనేజ్‌మెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ వర్క్‌షాప్‌లో వారికి అవగాహన కల్పిస్తారు. కాగా ఈనెల 26 నుంచి చంద్రబాబు ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచారయాత్ర ప్రారంభించనున్నారు. 20 రోజులపాటు రోజుకో పార్లమెంటు పరిధిలో చంద్రబాబు ఎన్నికల ప్రచారం చేస్తారు. ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో సభ, మరో రెండు నియోజకవర్గాల్లో రోడ్ షో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. చిత్తూరు లోక్‌సభ నుంచే ఎన్నికల ప్రచార యాత్ర ప్రారంభిస్తారు. అంతకుముందు ఈనెల 24, 25 తేదీల్లో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటిస్తారు.

# అధైర్యం వద్దు.. అండగా ఉంటాం

- కార్యకర్తల కుటుంబాలకు భువనమ్మ పరామర్శ
- రూ. 3 లక్షల ఆర్థికసాయం అందజేత
- బద్వేల్ నియోజకవర్గంలో 'నిజం గెలవాలి'



బద్వేల్(చైతన్యరథం): ఎన్ని కష్టాలు వచ్చినా ప్రాణాలకు తెగించి మరీ టీడీపీని కాపాడుకుంటున్నది కార్యకర్తలేనని, వారి కుటుంబాలు ఇబ్బందుల్లో ఉంటే ధైర్యం చెప్పి ఆదుకోవటం తమ కర్తవ్యం అని పార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా గురువారం కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో ఆమె పర్యటించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందించేందుకు నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గురువారం బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్లలో రెండు కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించి రూ.3 లక్షల రూపాయల చొప్పున ఆర్థికసాయం అందచేశారు. తొలుత పోరుమామిళ్ల గ్రామం, బలిజ కోటలో గత ఏడాది అక్టోబర్ 15వ తేదీన మృతి చెందిన మునెల్లి అక్కమ్మ (45) కుటుంబాన్ని, తరువాత గత ఏడాది సెప్టెంబర్ 12వ తేదీన మృతి చెందిన మెహబూబ్ చాంద్(40) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తనను చేసి భావోద్వేగానికి గురైన కుటుంబసభ్యులను భువనేశ్వరి ఓదార్చారు.



# నేడు పెంచలకోనకు చంద్రబాబు

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు శుక్రవారం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. చంద్రబాబు మధ్యాహ్నం ఒంటి గంటకు హెలికాప్టర్‌లో హైదరాబాద్ నుంచి బయల్దేరి వెంకటగిరి నియోజకవర్గంలోని రాపూరు మండలం గోనుపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గంలో పెంచలకోన పుణ్యక్షేత్రంలో శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుంటారు. అనంతరం హెలికాప్టర్‌లో ఉండవల్లి బయల్దేరతారు.

## సద్గురు త్వరగా కోలుకోవాలి: చంద్రబాబు




అమరావతి(చైతన్యరథం): సద్గురు జగ్గీ వాసుదేవ్ త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో తిరిగిరావాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఆకాంక్షించారు. సద్గురు వాసుదేవ్‌కు ఢిల్లీలోని అపోలో హాస్పిటల్‌లో బ్రెయిన్ సర్జరీ జరిగిన విషయం తెలిసిందే. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ సద్గురు త్వరగా కోలుకోవాలని, ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఎక్స్ వేదికగా ఆకాంక్షించారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రద్దుపై హైకోర్టు తాత్కాలిక స్టే



అమరావతి: ఏపీపీఎస్సీ 2018-నోటి ఫికేషన్ ప్రకారం నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను రద్దుచేస్తూ ఏపీ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు విస్తృత ధర్మాసనం తాత్కాలిక స్టే విధించింది. మెయిన్స్ పరీక్షను రద్దుచేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ ఇటీవల ఆదేశించింది. ఈ తీర్పును వ్యతి రేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు విస్తృత ధర్మాసనాన్ని ఆశ్రయించింది. గురువారం విచారణ చేపట్టిన విస్తృత ధర్మాసనం.. సిం గిల్‌బెంచ్ ఉత్తర్వులపై వారం రోజులపాటు స్టే విధించింది. నాటి గ్రూప్-1 నియామకాల్లో ఉద్యోగాలు పొందినవారు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు యథాతథ స్థితిలో ఉండొచ్చని పేర్కొంది. తదుపరి విచారణను మార్చి 27కి వాయిదా వేసింది. 2018లో నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్‌లో మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. ఎన్నడూలేని విధంగా మెయిన్స్ పరీక్ష పత్రాలను మూడుసార్లు మూల్యాంకనం చేశారని ఆరోపించారు. డిజిటల్ మూల్యాంకనం చేశారని, ఇది నోటిఫికేషన్‌కు విరుద్ధమని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తరువాత కోర్టు ఆదేశాలతో రెండుసార్లు మాన్యువల్‌గా మూల్యాంకనం చేశారని, ఈ క్రమంలోనే అక్రమాలు జరిగాయని విన్నవించారు. మంగళగిరి హాయ్‌లాండ్‌లో మూల్యాంకనం చేసినట్టు పిటిషనర్లు ఆధారాలు సమర్పించిన నేపథ్యంలో... 2018 నాటి గ్రూప్-1 నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ ఈ నెల 13న తీర్పు వెలువరించింది.

## పెత్తందారులెవరో అర్థమవుతోందా రాజా?!

### - జగన్‌పై లోకేష్ వ్యంగ్యం



అమరావతి(చైతన్యరథం): దెందులూరు నియోజకవర్గంలో బీసీ యువకులపై వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, ఆయన అనుచరులు చేసిన దాడిని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. ఇటీవల పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధమంటూ ప్రతిపక్షాలపై జగన్ అండ్ కో విమర్శలు గుప్పిస్తున్నారని..దెందులూరులో జరిగిన ఘటనతో పెత్తందారులెవరో అర్థమవుతోందా రాజా? అంటూ ఎద్దేవా చేశారు. తనలో ఉన్న ఫ్యూడలిస్ట్ అవలక్షణాలన్నింటినీ ఎదుటివారికి అంటగట్టి బురదజల్లడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతోపెట్టిన విద్య అంటూ వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కనీసం తమ ఎదుట నిలబడినా సహించలేని జగన్, ఆయన బ్యాచ్ ఈ మధ్య పేదలకు, పెత్తందారులకు యుద్ధం అంటూ ప్రతిపక్ష నేతలపై ఎదురు దాడి చేస్తున్నారని విరుచుకుపడ్డారు. దెందులూరు నియోజకవర్గం తిమ్మనగూడెంలో వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రచారానికి వెళ్లిన సమయంలో బీసీ యువకులు పిప్పర దుర్గాప్రసాద్, ఆయన స్నేహితులు పంచాయతీ బెంచ్‌పై కూర్చుని కష్టసుఖాలు మాట్లాడుకుంటున్నారు. మేం ప్రచారానికి వస్తే లేచి నిలబడి గౌరవించకుండా దర్జాగా కూర్చుని చేతులు ఊపుతారా అంటూ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు కోపంతో ఊగిపోతూ విచక్షణా రహితంగా దాడిచేసి గాయపరిచారు. నాకు తెలిసి శతాబ్దాల క్రితం రాచరికంలో కూడా ఇంత దారుణమైన పరిస్థితులు లేవు. ఎవరు అసలు సిసలైన పెత్తందారులో ఇప్పుడైనా అర్థమవుతోందా రాజా.. అంటూ లోకేష్ విమర్శలు గుప్పించారు.

## రామాంజనేయులుపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

### - సీఈఓకు అచ్చెన్నాయుడు లేఖ



అమరావతి(చైతన్యరథం): ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి, మాజీ ఐఏఎస్ అధికారి రామాంజనేయులుపై దాడి చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కి గురువారం లేఖ రాశారు. ప్రత్తిపాడు వైకాపా అభ్యర్థి బాలసాని కిరణ్‌కుమార్ వాలంటీర్లతో సమావేశాలు పెడుతూ ఎన్నికల నియమావళిని యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఈయన సిట్టింగ్ ఎమ్మెల్యే కాకపోయినా పోలీసులు ఆయన పట్ల ఎక్కడాలేని వినయ, విధేయతలు ప్రదర్శిస్తున్నారు. కిరణ్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసీపీ ప్రకటించిన రోజు కొంతమంది పోలీసులు వెళ్లి ఆయనకు పూల బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీఓ ఆఫీసులో సైతం లబ్ధిదారులకు ఈయన చేతే చెక్కులు ఇప్పించారు. అటు తర్వాత స్వయం సహాయక బృందాల మహిళలకు చీరలు, గిఫ్టులు పంపిణీ చేశాడు.

ఈ నెల 20వ తేదీన కిరణ్‌కుమార్ తన ఇంట్లో ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు మండలాలకు చెందిన వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ అభ్యర్థి రామాంజనేయులు అక్కడకు వెళ్లారు.వాలంటీర్లను ప్రలోభపెట్టి ఎన్నికల కోడ్ ఉల్లంఘించవద్దని హితవు చెప్పిన రామాంజనేయులుపై కిరణ్‌కుమార్ తన గూండాలతో దాడి చేయించాడు. భౌతిక దాడులకు పాల్పడిన వారిపై తగుచర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

### లోకేష్ అరెస్ట్ పిటీషన్‌పై విచారణ ఏప్రిల్ 15కు వాయిదా

విజయవాడ: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నారా లోకేశ్ 'రెడ్‌బుక్' పేరిట అధికారులను బెదిరిస్తున్నారని, ఆయనను అరెస్ట్ చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. విచారణను ఏప్రిల్ 15కు వాయిదా వేస్తున్నట్టు కోర్టు తెలిపింది. కాగా 'రెడ్ బుక్' పేరిట లోకేష్ అధికారులను బెదిరిస్తున్నారంటూ విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై లోకేష్ తరఫు న్యాయవాదులు గురువారం కౌంటర్ దాఖలు చేశారు. కౌంటర్ దాఖలు కావడంతో ఏప్రిల్ నెల 15న ఇరు పక్షాల వాదనలు వింటామని న్యాయమూర్తి చెప్పారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్ట్

*మద్యం పాలసీ కేసులో అదుపులోకి తీసుకున్న ఈడీ*

*సుప్రీం కోర్ట్‌ను ఆశ్రయించిన ఆప్ అధినేత*

ఢిల్లీ: దిల్లీ మద్యం పాలసీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైన గంటల్లో వ్యవధిలోనే కేజ్రీవాల్ నివాసానికి సెర్చ్ వారెంట్‌తో వెళ్లిన ఈడీ అధికారుల బృందం... ఆయన్ను ప్రశ్నించిన అనంతరం అదుపులోకి తీసుకుంది. మరోవైపు, ఈడీ వైఖరిని నిరసిస్తూ కేజ్రీవాల్ ఇంటి వద్ద ఆప్ కార్యకర్తల ఆందోళనకు దిగారు. ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ పరిణామాలతో సీఎం ఇంటివద్ద భారీగా పోలీసులు మోహరించడంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. కేజ్రీవాల్ అరెస్టయినప్పటికీ ఆయన సీఎంగా కొనసాగుతారని ఢిల్లీ మంత్రి అతిషీ స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ అరెస్టు పెద్ద కుట్రేనని ఎంపీ రాఘవ్ చద్దా అన్నారు. మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు రావాలని ఇప్పటికే ఈడీ తొమ్మిది సార్లు సమన్లు ఇచ్చినా కేజ్రీవాల్ హాజరయ్యేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. మరోవైపు, ఈ కేసులో కేజ్రీవాల్‌కు దిల్లీ హైకోర్టులో గురువారం ఊరట లభించలేదు. అరెస్టు నుంచి మినహాయింపు ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ప్రస్తుతం ఈ కేసు పురోగతి దృష్ట్యా ఇందులో తాము జోక్యం చేసుకోలేమని చెప్పిన గంటల వ్యవధిలోనే ఈడీ అధికారులు ఆయన ఇంటికి చేరుకుని అదుపులోకి తీసుకున్నారు.

**సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్**

ఇదిలా ఉండగా... ఈ అంశంపై కేజ్రీవాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. మద్యం విధానం కేసులో మధ్యంతర ఉపశమనం కల్పిస్తూ ఆదేశాలిచ్చేందుకు దిల్లీ హైకోర్టు నిరాకరించడాన్ని ఆయన లాయర్లు సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. ఈ అంశాన్ని అత్యవసర జాబితాలో చేర్చి గురువారం రాత్రి విచారణ జరిపించేలా లీగల్ టీమ్ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టే అవకాశం ఉంది.

**కేజ్రీవాల్ గొంతు అణచివేసేందుకే... అసెంబ్లీ స్పీకర్**

కేజ్రీవాల్ ఇంటికి ఈడీ అధికారుల రాకపై దిల్లీ అసెంబ్లీ స్పీకర్ రాం నివాస్ గోయెల్ స్పందించారు. మనీశ్ సిసోదియాను అరెస్టు చేసినా ఇప్పటివరకు ఏమీ దొరకలేదన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ గొంతు అణిచివేసేందుకే... ఆయన్ను అరెస్టు చేయాలని చూస్తున్నారని గోయెల్ విమర్శించారు.



## ఏపీలో పడకేసిన అభివృద్ధి: మురళీమోహన్

### - 'హోరెత్తిన ప్రజాగళం' గీతం ఆవిష్కరణ

హైదరాబాద్: జగన్ పాలనలో ఏపీలో అభివృద్ధి పడకేసిందని, గత ఐదేళ్లుగా రాష్ట్రం ఎంతో వెనుకబడిపోయిందని టీడీపీ నేత, మాజీ ఎంపీ మురళీమోహన్ అన్నారు. రాజధాని లేక రాష్ట్రం దిక్కులేనిదిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో "హోరెత్తిన ప్రజాగళం' గీతాన్ని పార్టీ నేతలు టీడీ జనార్థన్, తిరునగరి జ్యోత్స్న, పొట్లూరి శ్రీనివాసరావు, తదితరులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం మురళీమోహన్ మీడియాతో మాట్లాడారు. వైకాపా పాలనతో ఈ ఐదేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. దోపిడీ పెరిగిపోయింది. ప్రజల గురించి ఆలోచించాల్సిన ప్రభుత్వం.. అన్ని రంగాల్లో వెనుకబడేందుకు కారణమైంది. ఉచితాల వల్ల ప్రయోజనం ఉండదు. దాని బదులు ఉపాధి మార్గం చూపితే ప్రజల జీవితం మెరుగుపడుతుంది. చంద్రబాబు సీఎం అయితేనే ఏపీ మళ్లీ గాడిలో పడుతుందని మురళీమోహన్ అన్నారు.



# ఆరోగ్యశ్రీకి కాసుల్లేవు.. సొంత కాంట్రాక్టర్లకు వేలాది కోట్లు

- కమీషన్లు దండుకోవడంపై ఉన్న శ్రద్ధ పేదల ఆరోగ్యంపై లేదా?
- జగన్‌రెడ్డి నిర్లక్ష్యంతో రాష్ట్రంలో ఆరోగ్య విపత్తు
- ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు రూ. 1,500 కోట్లు
- ధ్వజమెత్తిన మాజీమంత్రి ఆలపాటి

అమరావతి(చైతన్యరథం): కమీషన్ల కోసం తన బినామీ, అస్మదీయ కాంట్రాక్టర్లకు అప్పులు తెచ్చి మరీ వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి.. పేదప్రజల ఆరోగ్యానికి సంజీవనిలాంటి ఆరోగ్యశ్రీ పథకం బకాయిలు చెల్లించేందుకు మాత్రం మనసు రావటం లేదని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. ఎలక్షన్ కోడ్ కు 10 రోజుల ముందు తన అస్మదీయ కాంట్రాక్టర్లకు జగన్ రెడ్డి అక్షరాలా రూ. 6,500 కోట్లు చెల్లించి పెద్ద మొత్తంలో కమీషన్లు అందుకున్నాడు. బిల్లుల చెల్లింపు కోసం ఏకంగా రూ. 4,700 కోట్లు అప్పులు తెచ్చాడు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ అసుపత్రులకు రూ. 1500 బకాయిలు చెల్లించేందుకు మాత్రం జగన్‌రెడ్డికి చేతులు రావటం లేదని ఆలపాటి దుయ్యబట్టారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆరోగ్యరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన ముఖ్యమంత్రి దేశం మొత్తం మీద జగన్ రెడ్డి ఒక్కరే అన్నారు. ఆయన మాటలు కోటలు దాటతాయి. చేతలు మాత్రం చేతులు కూడా దాటవు. జగన్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో వైద్య విపత్తు తలెత్తింది. పేదల కోసమే తాను అధికారంలోకి వచ్చానంటూ కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేస్తున్నాడు. ఆరోగ్య సురక్ష కింద ఇంటింటికీ వైద్యం అందిస్తానన్న జగన్ హామీ కేవలం ఎన్నికల స్టంట్‌గానే మిగిలిపోయింది. పీహెచ్‌సీల్లో కనీస సిబ్బంది లేరు, వైద్యులు లేరు. జ్వరం బిళ్లలు కూడా దొరకని పరిస్థితి. టీడీపీ హయాంలో నెలకొల్పిన డయాలసిస్ కేంద్రాలను కూడా మూసేశారంటే వైద్యఆరోగ్య శాఖ ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకోవచ్చునని ఆలపాటి అన్నారు.

### ప్రచారం తప్ప చేసిందేమీ లేదు

ఆరోగ్యశ్రీతో పేదలకు ఆరోగ్యం అంటూ సాక్షిలో భారీ ప్రకటనలకు వందలకోట్ల ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేసిన జగన్ రెడ్డి ....పథకం ద్వారా ఎందరు పేదలకు వైద్యం అందించారో చెప్పాలి. పేదల ఆరోగ్యంపై జగన్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రులకు రూ. 1500 కోట్లు ఎందుకు చెల్లించడంలేదు? బిల్లులు రాక వైద్యం చేసేందుకు ఆస్పత్రులు ముందుకు రాకపోవడంతో పేదల ప్రాణాలు పోతున్నాయి. ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించడానికి మనసురాని జగన్ రెడ్డి తన బినామీ కాంట్రాక్టర్లకు మాత్రం అప్పులు తెచ్చి మరీ కోట్ల రూపాయిల బిల్లులు చెల్లించి కమీషన్లు దండుకుంటున్నాడు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి పేదవారి ప్రాణాలు తీసే హక్కు మీకెక్కడిది? వైద్యం



కోసం అప్పులు చేస్తున్న పేదలు అవి తిరిగి చెల్లించలేక ప్రాణాలు తీసుకుంటున్నారు. పేదలు చచ్చిపోయినా ఫర్లేదు, తాడేపల్లి ప్యాలెస్ ఖజానా మాత్రం నిండాలి. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 15వ ఆర్థిక సంఘం 2023-24 కింద రూ. 514 కోట్లు నిధులిస్తే కేవలం రూ. 25 కోట్లు మాత్రమే విడుదల చేసి మిగిలిన సొమ్ము దారి మళ్లించేసిన ఘనుడు జగన్‌రెడ్డి. అభయహస్తం నిధులు రూ. 2118 కోట్లు కూడా దారి మళ్లించేశారు. గతంలో చంద్రబాబు ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా మెరుగైన వైద్యం అందిస్తే జగన్ రెడ్డి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేరుతో ప్రచారం చేసుకోవడమే తప్పించి చేసిందేమీ లేదు. ఈ ఐదేళ్లలో పేదలకు చేసిన ఒక్క మంచి పనైనా చేశానని జగన్‌రెడ్డి చెప్పగలరా అని ఆలపాటి ప్రశ్నించారు.

### పలు పథకాలు రద్దుచేసిన జగన్

చంద్రబాబు హయాంలో మహిళలకు ఉచితంగా మాస్టర్ హెల్త్‌చెకప్ కార్యక్రమం అమలు చేస్తే జగన్ దానిని రద్దు చేశాడు. ప్రసవానంతరం ప్రతి తల్లి, బిడ్డ క్షేమంగా ఇళ్లకు చేరాలనే లక్ష్యంతో చంద్రన్న తెచ్చిన తెచ్చిన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ రద్దు చేశాడు. పసి పిల్లలకు తల్లి ఒడిలా ఉండేలా ఇచ్చిన ఎన్టీఆర్ బేబీ కిట్స్ ఆపేశాడు. ప్రభుత్వ స్కూళ్లలోని పిల్లలకు ఉచితంగా నిర్వహించే కంటి పరీక్షల్ని రద్దుచేశాడు. అంబులెన్సుల నిర్వహణను తన అవినీతి భాగస్వామి విజయసాయిరెడ్డి అల్లుడి కంపెనీకి కట్టబెట్టి, రూ. 307 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాడు. వాహనాల నిర్వహణను మాత్రం గాలికొదిలేశాడు.

గిరిజనులకు వైద్య సేవలు అలస్యం కాకుండా ఉండేందుకు తెచ్చిన ఫీడర్ అంబులెన్సులు ఐదేళ్లుగా కదిలిందేలేదు. పేదలకు అండగా నిలిచే ముఖ్యమంత్రి సహాయనిధి పథకం రద్దు చేసి, దానికి వచ్చే విరాళాలను స్వాహా చేస్తున్నారు. ప్రమాదవశాత్తు మరణించినవారికి అందించే చంద్రన్న బీమా, మట్టి ఖర్చులను రద్దు చేశారు. చివరకు కరోనా మృతుల కుటుంబాలకు ఇవ్వాల్సిన నిధులనూ స్వాహా చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. జగన్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల కరోనా సమయంలో పేదలకు వైద్యం దూరమైంది. అంబులెన్సులు అందక వేలాది మంది ప్రాణాలు పోయాయి. బ్లీచింగ్ పేరుతో భారీ కుంభకోణానికి పాల్పడ్డారు. కరోనా సహాయ నిధికి వచ్చిన నిధుల్ని కూడా దోచుకున్నారని ఆలపాటి ధ్వజమెత్తారు.

# జగన్‌రెడ్డి 'నా' అన్నాడంటే..
# వారు నాశనమే

- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలందరికీ ద్రోహం చేసిన జగన్‌రెడ్డి
- ఐదేళ్లలో వారి కోసం కేటాయించిన రూ.1.30 లక్షల కోట్లు దారి మళ్లింపు
- 'నా' బాబాయ్ అంటూ వివేకాను చంపిన వైనం
- రోడ్డు పాలయిన తల్లి, చెల్లి
- మాణిక్యరావు విమర్శ

అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డి ఎవరినైనా నా అని అన్నారంటే వాళ్లు నాశనమయినట్లే అర్థమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రతిసభలోనూ నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అంటారు. వాస్తవంగా చూస్తే జగన్ పాలనలో ఆయా వర్గాలు సర్వనాశన మయ్యాయని చెప్పారు. జగన్‌రెడ్డి ఎంత దుర్మార్గుడో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చెందాల్సిన నిధులు దారి మళ్లించిన లెక్కలను చూస్తే అర్థమవుతుంది. ఆయన మాటలు తేనెలా ఉంటే చేతలు మాత్రం తడిగుడ్డతో గొంతులు కోసే విధంగా ఉంటాయి. జగన్‌రెడ్డి వీళ్లు నా వాళ్లు అన్నారంటే వాళ్లు నాశనం అయ్యారనే అర్థం చేసుకోవాలి. ముఖ్యంగా నాబాబాయ్ అన్నారు.తీరా చూస్తే బాబాయ్‌ని పొట్టన పెట్టుకున్నారు. షర్మిలను నాచెల్లి అన్నారు. తరువాత రోడ్డు పాలు చేశారు. జగన్‌రెడ్డి ఏ సభలో మాట్లాడినా నా బీసీ,



నా ఎస్సీ, నా ఎస్టీ, నా మైనారిటీ అని అంటారు. నిజానికి ఆ వర్గాలకు ఆయన చేసి నంత ద్రోహం ఎవరూ చేసి ఉండరు. జగన్‌రెడ్డి నిజస్వరూపం గత 5 ఏళ్లల్లో 500సార్లు రుజువయ్యింది.జగన్‌రెడ్డి చెప్పాడంటే చెయ్యడంతే అనేది ప్రజలు ఇప్పటికే గ్రహించారని మాణిక్యరావు అన్నారు.

### నా అనుకుండానే.. అన్నీ చేసిన చంద్రబాబు

ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు అనేవి ఆయా వర్గాలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు.బడ్జెట్‌లో ఎస్సీ,ఎస్టీల కోసం జనాభానిష్పత్తి ప్రకారం సబ్‌ప్లాన్ నిధులు కేటాయించాలి. రూ.లక్ష కోట్ల బడ్జెట్‌లో ఎస్సీలకు రూ.15 వేల కోట్లు కేటాయించాలి.ఎస్టీలకు రూ.5 వేల కోట్లు కేటాయించాలి. గతప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా నిధులు కేటాయించి వాటితో ఎస్సీ, ఎస్టీ పల్లెల్లోనే రోడ్లు, భవనాలు,కమ్యూనిటీ హాళ్లు, వీధిదీపాలు ఏర్పాటు చేశారు. చంద్రబాబు సైతం ప్రతి దళిత బిడ్డ, దళిత ప్రాంతం బాగుపడాలని సంక్షేమ,అభివృద్ధి ఫలాలు అందించారు.ఆయన ఎప్పుడూ నాఎస్సీ,ఎస్టీ అనకుండానే.. వాళ్లకు ఏం కావాలో, వాళ్ల జీవన ప్రమాణాలు ఎలా పెరగాలో ప్రణాళికలు రచించి మరీ అమలు చేశారు. ప్రేమ అనేది గుండెల్లో నింపుకొని వాళ్లను అన్నిరంగాల్లో అభివృద్ధి పరచాలి.అంతే తప్ప నోటిచివరి నుంచి వచ్చే మాటలతో ప్రయోజనం ఉండదని మాణిక్యరావు స్పష్టం చేశారు.

### మోసగించేందుకే మాయ మాటలు

జగన్‌రెడ్డి మాత్రం ఎస్సీ, ఎస్టీ నిధులు దారి మళ్లించి,ఆయావర్గాల ప్రజలు వాళ్ళ సొంత కాళ్ల మీద నిలబడేలా చేయకుండా ఆయన మీదే ఆధారపడి ఉండేలా చేశారు. మోసం చేసేందుకే నాఎస్సీ,నాఎస్టీ అంటూ మాయమాటలు చెబుతున్నారు. ఐదేళ్లల్లో రూ.1.30లక్షల కోట్లు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు సంబంధించిన సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారు.నాఅంటేనే నాటకం అని జగన్‌రెడ్డి అన్నట్లుంది. పంచాయితీ నిధులతో గ్రామాల అభివృద్ధికి కేటాయించాల్సిన రూ.12వేల కోట్లు దారి మళ్లించి తాడేపల్లి ప్యాలెస్‌లో దాచుకుని ఎన్నికల కోసం వాడుకునేందుకు సిద్ధపడుతున్నారు. రాజధాని అంటే మనిషికి గుండె లాంటిది. అటువంటి రాజధాని అభివృద్ధిని నీరుగార్చి ఆ ప్రాంతానికి ఖర్చు చేయాల్సిన రూ.1,000 కోట్లు మింగేసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాకబీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చెందాల్సిన అనేక పథకాలు రద్దుచేశారు. బీసీలకు చెందాల్సిన వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారు.డ్వాక్రామహిళలకు చెందిన రూ.2,118 కోట్ల అభయహస్తం నిధులు తినేశారు. మైనారిటీలకు చెందిన రూ.5వేల కోట్లు దారిమళ్లించారు. అణగారిన వర్గాలు జగన్‌రెడ్డిమోసాలు గమనించాలి,ఆయన మాయ మాటలకు పడిపోవద్దు. అధికారం కోసం ఏమైనాచెప్పేందుకు జగన్‌రెడ్డి సిద్ధంగా ఉంటాడు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీవర్గాల జీవితాలను నాశనం చేసినందుకు జగన్‌రెడ్డికి ఆయా వర్గాల ప్రజలు చెప్పుల దండలతో స్వాగతం పలికి తగిన బుద్ధిచెప్పాలని మాణిక్యరావు అన్నారు.

# వాలంటీర్ల వెనకున్న నేతలపై చర్యలు తీసుకోవాలి

- ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి రామాంజనేయులు డిమాండ్



గుంటూరు: వాలంటీర్ల మీద కాదు.. వారి చేత పని చేయిస్తున్న వైసీపీ నేతలపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని టీడీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి రామాంజనేయులు డిమాండ్ చేశారు. తనపై దాడిచేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. వైసీపీ అభ్యర్థి కిరణ్ ప్రలోభాలకు గురి చేస్తూ వాలంటీర్ల ద్వారా డబ్బులు పంచుతున్నారు.. ఇది తెలుసుకొని అక్కడకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తే తనపై దాడి చేశారన్నారు. ప్రలోభాలకు గురి చేస్తున్నప్పుడు ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. పోలీసుల ముందే తమపై మరోసారి దాడికి యత్నించారని రామాంజనేయులు ఆరోపించారు.

### ఎస్పీకి టీడీపీ, జనసేన నేతల ఫిర్యాదు

ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, కార్యకర్తలపై వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఇతర నేతలు దాడి చేసిన ఘటనపై టీడీపీ, జనసేన నేతలు గురువారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దాడిచేసిన వారిపై చర్యలుతీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాలంటీర్లకు కానుకలు, డబ్బు పంపిణీ అంశాలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్పీ ఆఫీసుకు వచ్చిన వారిలో టీడీపీ నేతలు తెనాలి శ్రావణ్‌కుమార్, పెమ్మసాని చంద్రశేఖర్, రామాంజనేయులు,పిడుగురాళ్ల మాధవి, జనసేన నేతలు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

### దాడిచేసి మా పైనే కేసులు

తమ అభ్యర్థిపై దాడి చేసి తిరిగి తమ పైనే కేసులు పెడుతున్నారని టీడీపీ గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఆరోపించారు. దాడులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. దాడులు అంటే భయపడే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు.

### భయపెట్టేందుకే: ఆలపాటి

ప్రతిపక్ష నేతలను భయభ్రాంతులకు గురి చేసేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విమర్శించారు.మరోసారి దాడికి యత్నిస్తే ఇంతకు ఇంత ప్రతిఘటన ఉంటుందన్నారు. ప్రజలే తిరగబడతారని హెచ్చరించారు.

## అనుమతుల్లేని హోర్డింగ్‌లు, బ్యానర్లు తొలగించాల్సిందే: ఈసీ

అమరావతి: అనుమతుల్లేని హోర్డింగులు, బ్యానర్లు తొలగించాలని తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది. 24 గంటల్లోగా హోర్డింగులు తొలగింపుపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. హోర్డింగుల తొలగింపుపై కేంద్ర కేబినెట్ కార్యదర్శికి, రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు ఈసీ లేఖలు పంపించింది. కోడ్ అమల్లోకి వచ్చినా పలుచోట్ల హోర్డింగులు కనిపిస్తున్నాయని ఫిర్యాదులు రావటంతో ఈ మేరకు ఈసీ ఆదేశాలుజారీ చేసింది.



# మహా గ్రంధిసాంగుడు!

- అవినీతికి అతనే బ్రాండ్ అంబాసిడర్
- ఆక్వా సాగుకు శ్రీనివాస్ వైరస్
- ఖాళీ భూములను దిగమింగిన వైనం
- భారీగా అక్రమాస్తుల సంపాదన

చక్కటి స్ఫురద్రూపం.
- ఎదుటివాళ్లను సులువుగా పడేయడానికి.

చిక్కటి చిర్నవ్వు.
- ఎదురొచ్చిన వాళ్లను నిండా ముంచేయడానికి.

అచెంచల వ్యక్తిత్వం.
- అవినీతిలో ఆటుపోట్లు తట్టుకోడానికి.

అతన్ని చూడగానే చేతులెత్తి నమస్కరించాలనిపిస్తుంది. అతని గురించి తెలుసుకున్నాక – నమస్కారం పెట్టి పారిపోవాలనిపిస్తుంది. నిజానికి – అతనొక అమీబా. రాజకీయ అవినీతిలో సంకోచ వ్యాకోచాలకు ఏమాత్రం వెరవడు. అతనొక వైరస్. నొప్పి తెలియకుండా నాశనం చేయగలడు. అతనే – భీమవరం వైసీపీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్. ఆక్వాను పట్టిపీడిస్తున్న శ్రీ'వైరస్!

కామా తురానాం నభయం.. నలజ్జ – ఈ సంస్కృత నానుడినే గ్రంధి తన సంపాదనకు ఆలవాలం చేసుకున్నాడు. కాకపోతే – కామాతురానాం అన్నది ఆయన అవినీతి సంపాదనకు ప్రతిపదార్థం. అతని రాజకీయాధికారం భీమవరానికి పరిమితమైనంది కనుక –అవినీతి సంపాదనలో వందల కోట్ల వద్దే ఆగాడు. అదే రాష్ట్రాధికారం చేతికి చిక్కివుంటే –అతని పార్టీ అధినేత జగన్‌కు పదిరెట్లు సంపాదించి ఉండేవాడే! ఏదేమైనా.. అవినీతిలో 'గ్రంధి.. ది గ్రేట్' అనడంలో సందేహాలు అక్కర్లేదు! అతిశయోక్తి అనుకోనక్కర్లేదు!!

ఆంధ్ర రాష్ట్రంలో –టౌనుకి పట్టణానికి మధ్యనుండే ప్రాంతాల్లో భీమవరం ఒకటి. చిల్లర చిల్లరగా సాగే అతిపెద్ద వ్యాపార కేంద్రం. కోటానుకోట్ల వ్యాపారాలు హడావుడి లేకుండా సాగుపోతుంటాయి. మరోపక్క –సముద్ర తీరానికి సమీపంలోని భీమవరంలో ఆక్వా వ్యాపారం కేంద్రీకృతమైంది. కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలు మొదలయ్యాయి. ఆకస్మిక సంపాదనలతో విలాసవంతమైన పట్టణంగా అభివృద్ధి చెందుతోంది. అదే కలిసొచ్చింది –అవినీతి 'గ్రంధి'సాంగుడికి!

భీమవరం కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా ఇమేజ్ తెచ్చుకున్న గ్రంధి –ఆ ఇమేజ్‌తోనే పేద, మధ్యతరగతి వర్గాలను నిండా ముంచాడు. ఆరితేరిన అనుభవం.. వెనకేసిన అవినీతి సొమ్ము పెట్టుబడిపెట్టి –దుష్ట రాజకీయ గుంపునకు దగ్గరయ్యాడు. అలా –రాజకీయాల్లోకి వచ్చిన గ్రంధి శ్రీనివాస్ అధికారాన్ని అడ్డం పెట్టుకుని అంతులేని దందాలకు గ్రంధి–సాంగుడయ్యాడు. ఆక్వా రైతులు గ్రంధి శ్రీనివాస్ పేరు చెబితే గజగజలాడతారు. చేపల చెరువులకు అనుమతులు ఇవ్వడం నుంచి.. పంట ఉత్పత్తుల అమ్మకం వరకు అన్నింటిలోను శ్రీ'వైరస్‌కు కప్పంగట్టాలి. కబ్జాలు, సెటిల్‌మెంట్లు, బెదిరింపులు, దౌర్జన్యాలే –ఆధునిక రాజకీయాలన్న కొత్త నిర్వచనానికి నాంది పలికాడు. అక్రమమార్గంలో కోట్లు కొల్లగొడుతున్న గ్రంధి శ్రీనివాస్ అవినీతి చరిత్ర అనంతం, అనన్యసామాన్యం. లక్షల నుంచి కోట్ల వరకూ –ఏ దందాలోనూ శ్రీనివాస్ ప్రత్యక్ష పాత్ర ఉండదు. 'గ్రంధి' అనే ముద్ర మాత్రమే కనిపిస్తుంది. ఇంటిపేరునే అవినీతికి బ్రాండ్‌నేమ్ చేసుకున్నాడు. గ్రంధి అవినీతి బ్రాండ్‌ను అంతకంతకూ విస్తరించుకుపోతున్న హీరో –రవితేజ. గ్రంధి కొడుకు. వందల కోట్ల విలువైన దందాలు రవితేజ కనుసన్నల్లో సాగిపోతుంటాయి. గత ఐదేళ్లలో ప్రకృతి వనరులను పిండేసి.. రూ.800 కోట్లు వెనకేసిన ఉదంతం చైతన్యరథం ప్రత్యేక కథనం.

## మెత్తటి మట్టి మనుషులు!

మెత్తటి మట్టి మనిషులు గ్రంధి కుటుంబం. మట్టంటే పడిచస్తారు. నేల కనిపిస్తే పోర్లాపడి ముద్దెట్టుకుంటారు. అది ఖాళీ అని తెలిస్తే –కబ్జా చేసి పడేస్తారు. నియోజకవర్గంలో ఖాళీ జాగా కనిపిస్తే రాత్రికి రాత్రే ప్రేమించేస్తారు. వృథాగా పడుందన్న బాధతో దొంగ పత్రాలు సృష్టించి దగ్గరకు తీసుకుంటారు. వారం తిరక్కుండా –స్థలాన్ని బ్యాంకుల్లో కుదువపెట్టి కోట్ల రూపాయల అప్పులు తెచ్చుకుంటారు. ఈ తంతంగం మొత్తం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నేతృత్వంలో –కుటుంబసభ్యులే అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వర్తిస్తారు. భీమవరం బైపాస్ రోడ్డు సమీపంలో రూ.30 కోట్ల విలువ చేసే 3 ఎకరాల పొలాన్ని అలాగే దగ్గరకు తీసుకున్నారు. కృత్తివెన్ను మండలం కొమ్మలపూడిలో సర్వే నెం.279/1లో 20 ఎకరాలు, పొండాడ గ్రామంలో సర్వేనెం.675/2లో 5 ఎకరాలు భూమిని అలాగే మింగేశారు. భీమవరం పట్టణానికి అనుకునివుండే నాయివారి వీధిలో విలువైన స్థలాలను కబ్జా చేసి.. రెసిడెన్షియల్ భవనాలు నిర్మించి సమాజానికి ఎనలేని సేవ చేశారు. అందుకు గ్రంధి కుటుంబానికి దక్కిన ప్రతిఫలం –రూ.60 కోట్లు. మారుతీనగర్‌లో, బస్టాండ్ వెనకాలున్న ఖాళీ స్థలాలనూ దొంగ పత్రాలతో చేజిక్కించుకుని.. కమర్షియల్ భవనాలు నిర్మించి.. రూ.100 కోట్ల మేర సంపాదించి.. అవినీతి సేవలో అనితర సాధ్యులనిపించుకున్న వన్ అండ్ ఓన్లీ ఫ్యామిలీ –'గ్రంధి'!

## అంతులేని ఆస్తులు

అయిదేళ్లలో సంపాదించిన అవినీతి సొమ్ముతో తెలంగాణ, తమిళనాడు, కర్నాటకలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టారు. తమిళనాడులోని కాంచీపురంలో వందల కోట్ల విలువైన భూములు కొనుగోలు చేశాడు. తెలంగాణలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు పక్కన 6 ఎకరాలు, జూబ్లీహిల్స్‌లో రూ.5 కోట్ల ఫ్లాటు, బెంగుళూరు ఎయిర్‌పోర్టు సమీపంలో 12 ఎకరాల భూమి కొనుగోలు చేశాడు. వైసీపీ అధినేత అత్యంత విలాశవంతమైన ప్యాలెస్‌లు కట్టుకోగా లేనిది, తనస్థాయికి తగ్గట్టు భవనం నిర్మించుకుంటే తప్పేంటని భావించాడో ఏమో. తన సెగ్మెంట్‌లోనే రూ.30 కోట్లతో అత్యంత విలాసవంతమైన భవనాన్ని నిర్మించుకున్నాడు గ్రంధి. ఈ భవనం అలంకరణకు చెన్నైనుంచి కోట్ల రూపాయల విలువైన ఫర్నిచర్‌ను కొనుగోలు చేయడం విశేషం.

## అవినీతి దందాలు

నియోజకవర్గంలో ఏ అభివృద్ధి పని మొదలుపెట్టినా ముందుగా గ్రంధి శ్రీనివాస్‌కి ముడుపులు చెల్లించాలి. భీమవరం మండలం వీరవాసరంలో జలజీవన్ కింద చేపట్టిన రూ.20 కోట్ల పనుల్లో పెద్దఎత్తున అక్రమాలు చోటు చేసుకోవడం జరిగింది. 13వ వార్డులో సిమెంటు రోడ్డు నిర్మాణానికి అంచనాలు రెట్టింపు చేయడం, భీమవరం 3వ పట్టణంలో 40 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డులో అక్రమాలకు పాల్పడడంవంటి ఎన్నో దందాలు ఇక్కడ చోటుచేసుకున్నాయి.

## అవినీతి వరంగా భీమవరం

భీమవరం పట్టణంలో కొత్త భవనాల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం, బాండ్లు జారీ చేయడంవంటి వాటిల్లో పెద్దఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయి. వీటన్నింటికీ కర్త, కర్మ, క్రియ గ్రంధి శ్రీనివాసే. ఇతని ఖాతాలో పైసలు పడితేనే ఫైలు ముందుకెళుతుంది. లేకుంటే కొర్రీలతో చెత్తబుట్ట పాలవుతుంది. కప్పం కట్టినవాళ్లకు ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకోవచ్చు.. పట్టణవిభాగం అధికారులు కూడా అటువైపు కన్నెత్తి చూడరు. ఐదేళ్లలో ఎమ్మెల్యే దందాకు రూ.50 కోట్లమేర ఆదాయం మున్సిపాలిటీ నష్టపోయినట్లు సమాచారం. ఇక్కడ పనిచేసిన అధికారి రూ.60 కోట్ల మేర అక్రమాస్తులతో అవినీతి నిరోధక శాఖ అధికారులకు దొరికారంటే అతని వెనుక ఉన్న పెద్ద చేపల బాగోతాలు అంతులేనివి.

## ఇళ్లపట్టాల్లో అవినీతి

గొల్లవానితిప్ప సమీపంలో 100ఎకరాలకు పైగా అసైన్డ్‌భూమిని దిగమింగిన భూబకాసురుడు గ్రంధి శ్రీనివాస్. చివరకు పేదలకు ఇచ్చే సెంటు పట్టాలో కూడా రూ.30 కోట్ల మేర సొమ్ము వెనకేశారు. పేదలకు ఇళ్ల పట్టాలిచ్చే ప్రాంతాలను ముందుగానే గుర్తించి కుటుంబసభ్యులు, అనుచరులతో అక్కడ తక్కువ మొత్తానికి భూమిని కొనుగోలుచేసి తరువాత ఆ భూములను తిరిగి ప్రభుత్వానికి రెట్టింపు రేట్లకు అమ్మి కోట్ల రూపాయలు వెనకేశారు. అప్పటికీ ధన దాహం తీరక ఇళ్లస్థలాల చదును పేరుతో మరో రూ.3 కోట్ల మేర వెనకేశారు.

## అవినీతి చేపలు

గత కొంతకాలంగా –ఆక్వాకు కేరాఫ్ అడ్రెస్ భీమవరం. అందుకే –ఆ వ్యాపారంపై తను ఎదగాలనుకున్నాడు ఎమ్మెల్యే గ్రంధి. దందాల వైసీపీ ఇచ్చిన లైసెన్స్ ఉందికనుక –అధికారాన్ని ప్రయోగించాడు. ఆక్వా సాగులో అన్ని విభాగాలకు కప్పం నిర్ణయించాడు. అలా ఆక్వా దందా మొదలైంది. చేపల చెరువుకు అనుమతి ఇవ్వడం నుంచి సీడ్, దాణా, ఉత్పత్తుల అమ్మకం వరకు అన్నింటిలోను గ్రంధి శ్రీనివాస్‌కు కప్పం కట్టక తప్పని స్థితి వచ్చింది. చేపల చెరువు అనుమతికి ఎకరాకు రూ.10 లక్షల చొప్పున వసూలు చేశారు, చేస్తున్నారు. చెరువుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలంటే రూ.లక్ష, దాణా లైసెన్స్‌కు 5 నుంచి రూ.10 లక్షలు. ఇలా ప్రతి దశకూ రేటు పెట్టి ఆక్వాను అల్లాడించాడు గ్రంధి. అలా సంపాదించిన అవినీతి సొమ్మును అదేరంగంలో పెట్టుబడి పెట్టడం.. అతని కుటుంబ సేవా స్పృహకు నిలువెత్తు నిదర్శనం. అలా పుట్టుకొచ్చిన కంపెనీలే –జయ, విజయ ఆక్వా ఫార్మ్, జేవీఆర్ హనుమాన్ ఫిష్ ఫార్మ్స్, జెయస్ ఆగ్రో ఫార్మ్స్, ఎస్‌జి ఆక్వా ఫార్మ్, సాగర్ గ్రంధి ఎక్స్‌పోర్ట్స్, షుగర్ ఐస్ ప్లాంట్స్‌వంటి కంపెనీలు. ఆక్వా రైతులు ఈ కంపెనీల నుంచే ఉత్పత్తులు కొనుగోలు చేయాలి. ఇది గ్రంధి ఆదేశం. కాదని సాగుకు సిద్ధమైతే –చెరువులో పడి చావాల్సిందే! ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కంపెనీలనుంచి కాకుండా ఇతర కంపెనీలనుంచి ఆక్వా రైతులు ఏమైనా ఉత్పత్తులు కొనుగోలు చేస్తే సాయంత్రానికల్లా ఆ రైతుల మీద అధికారులతో దాడులు చేయించి వేధింపుల పర్వానికి శ్రీకారం చుడతారు. ఆక్వాలో అవినీతి దందా కొనసాగిస్తూ అయిదేళ్లలో రూ.250 కోట్ల మేర వెనకేశాడు గ్రంధి.



## మద్యం మాఫియా

భీమవరం నియోజకవర్గంలో బార్ పెట్టాలంటే ముందు గ్రంధి శ్రీనివాస్ కుమారుడు రవితేజకు సూట్‌కేసు అందజేయాల్సిందే. నియోజకవర్గంలోని 25 బార్‌లవద్ద రూ.3 కోట్ల మేర సొమ్ము వసూలు చేసి అనుమతి ఇచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో కూడా డ్యూటీ ఫ్రీ లిక్కర్‌ను విక్రయించే దందానూ రవితేజే నిర్వహిస్తుంటారు. అధిక ధరలకు మద్యాన్ని కొనలేక నాటుసారా తాగి ఆసుపత్రి పాలైన సంఘటనలు కోకొల్లలు. భీమవరంలో పర్సంటేజీలు, ట్యాక్స్‌లే కాదు ప్రభుత్వ వ్యవహారాల్లోనూ ప్రతి పనికీ రేటు పెట్టారు. రెవెన్యూ రికార్డుల్లో మార్పులు, చేర్పులు చేయాలన్నా, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో చేరాలన్నా ఎమ్మెల్యే కుటుంబానికి ట్యాక్స్ చెల్లించాల్సిందే. సబ్‌స్టేషన్ ఉద్యోగాలు రూ.25 లక్షలు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు రూ.2 కోట్లు, అధికారుల బదిలీ, పోస్టింగుల్లో రూ.5 కోట్లు, కాంట్రాక్టర్ల నుంచి వసూలు రూ.12 కోట్లు, కోడిగుడ్లు, చిక్కీ సరఫరా నుంచి రూ.80 లక్షలు, అంగన్‌వాడీ పోస్టుల అమ్మకం రూ.40 లక్షలు, పోలీస్ స్టేషన్‌లనుంచి మామూళ్లు రూ.3 కోట్లు. అవినీతి ఇలాకలో –'గ్రంధి.. ది గ్రేట్' అనేది.

## టూకీగా..

దిగొచ్చిన పతంజలి..

### సుప్రీంకోర్టుకు క్షమాపణ

న్యూఢిల్లీ: వినియోగదారులను తప్పుదు ప్రకటనలతో తప్పుదోవ పట్టించే కేసులో సుప్రీంకోర్టుకు పతంజలి సంస్థ క్షమాపణలు చెప్పింది. తాము ఇచ్చిన ధిక్కార నోటీసులకు సమాధానం ఇవ్వకపోవడంతో రెండు రోజుల క్రితం పతంజలిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. యోగాగురు బాబా రాందేవ్, పతంజలి సంస్థ ఎండీ బాలకృష్ణలు తమ ముందు హాజరు కావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. మీ మీద చర్యలను ఎందుకు ప్రారంభించకూడదో చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొంది. ఈ క్రమంలో సర్వోన్నత న్యాయస్థానానికి పతంజలి సంస్థ క్షమాపణలు చెప్పింది. పతంజలి ఆయుర్వేద సంస్థ ఆధునిక వైద్య విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తోందంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు గత ఏడాది నవంబర్ లో పతంజలిని మందలించింది. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని సూచించింది. తమ ఆదేశాలను పాటించకపోతే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించింది. ఇకపై అలాంటి ఉల్లంఘనలు జరగవని సుప్రీంకోర్టుకు పతంజలి తెలిపింది. అయినప్పటికీ, ప్రకటనలు వస్తుండటంతో సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, పతంజలి సంస్థ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. న్యాయ వ్యవస్థ పట్ల తమకు ఎంతో గౌరవం ఉందని అఫిడవిట్ లో పతంజలి ఎండీ బాలకృష్ణ తెలిపారు. భవిష్యత్తులో అలాంటి ప్రకటనలు రాకుండా చూసుకుంటామని చెప్పారు. తమ ఉత్పత్తుల ద్వారా ప్రజలు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలన్నదే తమ ఉద్దేశమని అన్నారు.

### నేడు ఐపీఎల్ ప్రారంభం...

మ్యాచ్ మధ్యలో స్వీడన్ డీజే ఆక్స్ వెల్ ప్రదర్శన

చెన్నై: ఐపీఎల్-2024 సీజన్ కు సర్వం సిద్ధమైంది. శుక్రవారం చెన్నైలోని చిదంబరం స్టేడియంలో తొలి మ్యాచ్ జరగనుంది. చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగే ఈ పోరులో ఇన్నింగ్స్ మధ్యలో సంగీత కచేరి ఏర్పాటు చేశారు. స్వీడన్ కు చెందిన ప్రముఖ డీజే, రికార్డ్ ప్రొడ్యూసర్, రీమిక్స్ స్పెషలిస్ట్ ఆక్స్ వెల్ తన ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించనున్నాడు. ఈ మేరకు ఐపీఎల్ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఇక, మ్యాచ్ కు ముందు ఓపెనింగ్ సెర్మనీలో అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్, ఏఆర్ రెహమాన్, సోను నిగమ్ ఆడిపాడనున్నారు. సాయంత్రం 6.30గంటలకు ఐపీఎల్ ప్రారంభ వేడుకలు మొదలవుతాయి. స్టార్ స్పోర్ట్స్ చానల్ లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించవచ్చు.

టెక్ట్స్ మెసేజ్ రూపంలోకి

### వాయిస్ నోట్‌లు...

కొత్త ఫీచర్ తీసుకువస్తున్న వాట్సాప్

ప్రముఖ సోషల్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ సరికొత్త ఫీచర్‌ను తీసుకు వస్తోంది. ఈ కొత్త ఫీచర్ ద్వారా వాయిస్ నోట్‌లను టెక్ట్స్ రూపంలోకి మార్చడం సాధ్యపడుతుంది. స్పీచ్ రిక గ్నిషన్ టెక్నాలజీని ఉపయోగించి వాయిస్ మెసేజ్ లను టెక్ట్స్ రూపంలోకి మార్చుతారు. వాయిస్ మెసేజ్ లను వినే పరిస్థితి లేనప్పుడు, ఆ మెసేజ్‌లను సందేశాల రూపంలో చదువు కునేందుకు ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది. ప్రస్తుతానికి ఐఫోన్ యూజర్లకు ఈ ఫీచర్ బీటా వెర్షన్ రూపంలో అందుబాటులో ఉంది. త్వర లోనే ఆండ్రాయిడ్ యూజర్లకు కూడా ప్రయోగా త్మకంగా అందించనున్నారు. వినికిడి లోపం ఉన్న వారికి ఈ ఫీచర్ ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని వాట్సాప్ భావిస్తోంది.

# ప్రధాని సభలో భద్రతా వైఫల్యంపై ఈసీ దృష్టి

## నివేదిక ఇవ్వాలని సీఈఓకు ఆదేశం

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొన్న సభలో భద్రతా వైఫల్యంపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. దీనిపై నివేదిక ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనాను కోరింది. త్వరగా విచారణ పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సభలో అడుగడుగునా పోలీసుల వైఫల్యం కనిపించింది. లక్షలాదిమంది ప్రజలు హాజరైన ఈ సభలో పోలీసులు భద్రతా ఏర్పాట్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వచ్చాయి. పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తన యంత్రాంగంతో బందోబస్తు విధులు సమర్థంగా చేయించటంలో విఫలమయ్యారని కూటమి పార్టీలు ఆరోపించాయి. ప్రధాని సభలో జరిగిన తొక్కిసలాట, రభసే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నాయి. ప్రధాన వేదికకు సమీపంలో ఉన్న వీవీఐపీ గ్యాలరీలోనే నీళ్ల సీసాలు విసరడం, వేదిక ముందు తోపులాట చోటుచేసుకున్నా పట్టించుకోలేదు. వీవీఐపీ, మీడియా గ్యాలరీల్లోకి కార్యకర్తలు చొచ్చుకువచ్చి తోపులాటకు దిగినా పోలీసులు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు. మైక్ సిస్టం ఏర్పాటు చేసిన ఎన్‌క్లోజర్‌లోకి జనం తోసుకురావటంతో ప్రధాని, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ప్రసంగిస్తున్న సమయాల్లో మైకులు పనిచేయలేదు. అక్కడే ఉన్న పోలీసులు తోసుకువస్తున్న జనాన్ని అదుపు చేయలేదు సరికదా.. పరిస్థితిని చక్కదిద్దేందుకు వెళుతున్న వాలంటీర్లను మాత్రం అడ్డుకున్నారు. సభ నిర్వహణ కోసం నియమితులైన ఆహ్వాన కమిటీ సభ్యులను కూడా ఎటూ కదలనీయకుండా పోలీసులు కట్టడి చేయటం విమర్శలకు తావిచ్చింది. వేదిక మీద ప్రధానిని సత్కరించేందుకు తీసుకెళుతున్న శాలువాలు, బొకేలను సైతం పోలీసులు అనుమతించలేదు. ఇక సభకు వస్తున్న వాహనాలను ఉద్దేశపూర్వకంగా రోడ్లపై ఆపేసి ట్రాఫిక్‌జామ్‌లు సృష్టించారు. దీంతో సభకు బయలుదేరిన జనంలో మూడొంతులు మంది రోడ్లపైనే చిక్కుకుపోయారు. భద్రతా వైఫల్యంపై ఈసీకి టీడీపీ, జనసేన, బీజేపీ ఫిర్యాదు చేశాయి. పోలీసుల వైఫల్యంపై ఫిర్యాదులు అందడంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. ఈ నేపథ్యంలో దీనిపై విచారణ జరిపి త్వరగా నివేదిక ఇవ్వాలని ఏపీ సీఈవో ముఖేష్ కుమార్ మీనాకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది.

సీ విజిల్ ఫిర్యాది వివరాలు బహిర్గతం

## ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

అమరావతి: ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేసిన వ్యక్తి గురించి వైకాపా నాయకులకు సమాచారం ఇచ్చిన ఘటన ఏలూరు జిల్లాలో చోటుచేసుకుంది. దీంతో ఫిర్యాదు ను బహిర్గతం చేసిన ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడింది. ఏలూరు జిల్లా చేబ్రోలు గ్రామ సచివాలయం-1 పంచా యతీ కార్యదర్శి బి.రవిచంద్ర, ఉంగుటూరు తహసీల్దార్ కార్యా లయ జూనియర్ అసిస్టెంట్ అమృతను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వు లు జారీ అయ్యాయి. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ ఉంగు టూరు ఎంపీడీవో శర్మకు షోకాజ్ నోటీసు జారీ చేశారు.

# రాజకీయ హత్యలపై ఈసీ సీరియస్

## సీఈఓకు వివరణ ఇచ్చిన ఎస్పీలు

అమరావతి: గిద్దలూరు, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో జరిగిన రాజకీయ హత్యలు, మాచర్లలో వాహనం తగలబెట్టిన ఘటనలను ఈసీ సీరియస్‌గా తీసుకుంది. ఈ మూడు హింసాత్మక ఘటనలపై ప్రకాశం, పల్నాడు, నంద్యాల జిల్లాల ఎస్పీలు పరమేశ్వర్‌రెడ్డి, రవిశంకర్ రెడ్డి, కె.రఘువీరారెడ్డిల నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముకేశ్‌కుమార్ మీనా వివరణ తీసుకున్నారు. ముగ్గురు ఎస్పీలు గురువారం సీఈవో మీనా ఎదుట హాజరుకాగా... ఒక్కొక్కరితో విడివిడిగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. శాంతిభద్రతలు కాపాడే విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారు? రాజకీయ హత్యల దాకా పరిస్థితులు దిగజారే వరకు ఎందుకు వేచి చూడాల్సి వచ్చిందని ఎస్పీలను ప్రశ్నించారు. మాచర్ల నియోజకవర్గం చాలా కాలంగా సున్నిత ప్రాంతాల జాబితాలో ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేశారని పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డిని నిలదీశారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత హెచ్చరికలు జారీ చేసినా ఎందుకు నిర్లక్ష్యం వహించారని ప్రశ్నించారు. రాష్ట్రం లో శాంతిభద్రతల విషయంలో ఈసీ నేరుగా నిఘా పెట్టిందన్నారు. ముగ్గురు ఎస్పీలు ఇచ్చిన వివరణల నివేదికలను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపనున్నారు. ఈ నెల 16 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. కోడ్ వచ్చిన తర్వాత ఆళ్లగడ్డలో టీడీపీ కార్యకర్త ఇమాం హుస్సేన్‌ను, గిద్దలూరులో టీడీపీ ఎస్టీ నాయకుడు మునయ్యను వైసీపీ మూకలు దారుణంగా హత్య చేశాయి. అదే విధంగా మాచర్లలో టీడీపీ నేతకు చెందిన కారును తగలబెట్టడం మరింత కాకరేపింది. ఈ హత్యలపై టీడీపీ భగ్గుమంది. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ పరిణామాలను రాష్ట్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. హింసను ఎందుకు ఆపలేకపోయారో వివరణ ఇవ్వాలని సీఈవో ముఖేశ్ కుమార్ మీనా మూడు జిల్లాల ఎస్పీలను ఆదేశించారు. పల్నాడు, ప్రకాశం, నంద్యాల ఎస్పీలను తన ఎదుట హాజరు కావాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి, ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, నంద్యాల ఎస్పీ రఘువీరారెడ్డి నేడు ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా ఎదుట హాజరై వివరణ ఇచ్చారు.

### హింస నిరోధానికి గట్టి చర్యలు: మీనా

రాజకీయ హింసాత్మక ఘటనలపై మూడు జిల్లాల ఎస్పీలను వివరణ కోరామని మీనా చెప్పారు. ప్రకాశం జిల్లా గిద్దలూరులో జరిగినది రాజకీయ హింసేనని అక్కడి ఎస్పీ చెప్పారన్నారు. ఆళ్లగడ్డలో జరిగిన హత్య మాత్రం కుటుంబాల మధ్య కక్షల వల్ల జరిగిందని ఆ జిల్లా ఎస్పీ చెప్పారు. మాచర్ల కారు దహనం ఘటన రెండు వర్గాల మధ్య ఘర్షణ అని ఆ జిల్లా ఎస్పీ చెప్పారు. మూడు ఘటనలపై ఎస్పీల నుంచి వివరణ తీసుకున్నాం. రాజకీయ హింస జరగకూడదనే లక్ష్యం తో పనిచేస్తున్నాం. కోడ్ వచ్చిన మరుసటి రోజే హింసా త్మక ఘటనలు జరగడంతో కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏపీలో పరిణామాలపై ఈసీఐ ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటోంది. హింసాత్మక ఘటనలు జరగకూడదని ఎస్పీలకు గట్టిగా చెప్పాం. రాజకీయ హింసను నిరోధించేలా అన్ని పార్టీలతో మాట్లాడాలని అన్ని జిల్లాల ఎస్పీలను ఆదేశించామని మీనా తెలిపారు.

## • కుక్క కాటు... చెప్పు దెబ్బ •

నీలివార్త

# చంద్రబాబు మహా దోపిడీ

(కిరాయి రచయిత విజయబాబు)

## నిప్పులాంటి నిజం

- తన మహా దోపిడీని చంద్రబాబుకు అంటగట్టి చెప్పిన అబద్ధమే వంద సార్లు చెప్పించడం జగన్ నైజం. కిరాయి రచయిత విజయబాబు అబద్ధపు రాతలు రాయిస్తున్నాడు. అధికార భాషా కమిషన్ ఛైర్మన్ విజయబాబు తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు మరియు ప్రతిపక్ష నేత చంద్రబాబుపై నిరాధార నిందలతో ఒక పుస్తకం రాశారు.
- దాన్ని ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తాడేపల్లిలో ఆవిష్కరిస్తూ.. ఎన్నికల్లో జగన్ రెడ్డి పార్టీకి లబ్ధి చేకూర్చేందుకు, ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు చంద్రబాబుపై ఆధార రహిత ఆరోపణలు చేశారు.
- చంద్రబాబుపై జగన్ రెడ్డి ప్రభుత్వం నమోదు చేసిన ఆరోపణలకు సీఐడీ ఆధారాలు చూపలేకపోయిందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.
- పోలవరంలో చంద్రబాబు ప్రభుత్వం అవినీతి చేయలేదని ఢిల్లీ హైకోర్టులో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అఫిడవిట్ దాఖలు చేసింది. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు మరియు ఆయన భార్య భువనేశ్వరి గారికి ఉన్నది ఒక్క హెరిటేజ్ మాత్రమే.. అదికూడా 35 ఏళ్ల పాటు భువనేశ్వరిగారి కష్ట ఫలితం.
- 2004లో హైదరాబాద్‌లోని ఇల్లు అమ్ముకునే స్థితిలో ఉన్న జగన్‌రెడ్డి కుటుంబం నేడు 8 లక్షల కోట్లకు ఎలా ఎగబాకింది? అధికారికంగా 16 కంపెనీలు, అనధికారికంగా మరో 50కి పైగా సూట్ కేసు కంపెనీలు జగన్ రెడ్డికి ఎలా వచ్చాయి? రాజప్రాసాదాలను తలదన్నే 5 ప్యాలెస్ లు ఎలా వచ్చాయి? వేలాది ఎకరాలు ఎలా చేకూరాయి?
- తండ్రి అధికారాన్ని, తన అధికారాన్ని దుర్వినియోగం చేసి మహా మహా దోపిడి చేయటం వల్లనే రూ.8 లక్షల కోట్ల ఆస్తులు పోగయ్యాయన్నది బహిరంగ రహస్యం.
- మహా దోపిడీకి పాల్పడి ఉండకపోతే జగన్ కోర్టు వాయిదాలకు హాజరై తీర్పు పొందవచ్చుకదా? గైర్హాజరవుతూ 3,700 వాయిదాలు ఎందుకు తీసుకున్నారు? శిక్ష పడుతుందనే భయంతోనే కదా?
- జగన్ రెడ్డి తన మితిమీరిన, మహా దోపిడీని కప్పిపెట్టుకునేందుకు దొంగే.. దొంగ దొంగ అన్నట్లు చంద్రబాబుపై అబద్ధపు పుస్తకాలు వేయిస్తున్నాడు. అందుకు దోపిడీ డబ్బుతో కిరాయి రచయిత విజయబాబును పనిముట్టుగా వాడుకున్నాడు.



- అవినీతి చక్రవర్తి జగన్ పంచన చేరిన విజయబాబు, సజ్జల ఆత్మవంచనకు, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు దిగజారారు. వీరిద్దరిపై ఎన్నికల కమిషన్ వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయాలి... వారిరువురినీ ప్రభుత్వ పదవుల నుంచి తొలగించాలి.

# కాకాణి అక్రమ మైనింగ్‌లో కలెక్టర్, ఎస్పీలకు వాటాలు

- ఆధారాలతో సహా రెడ్ హ్యాండెడ్‌గా పట్టించినా చర్యలు తీసుకోవడంలో హ్యాండ్సప్
- వేల కోట్ల విలువైన అక్రమ దందాలో భాగముండటంతోనే ఉన్నతాధికారుల మౌనం
- కలెక్టర్, ఎస్పీలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నాం
- మాజీ మంత్రి సోమిరెడ్డి ధ్వజం



నెల్లూరు, చైతన్యరథం: నెల్లూరు జిల్లాలో యథేచ్ఛగా అక్రమ మైనింగ్ జరుగుతోందని, వేల కోట్ల విలువైన క్వార్ట్జ్, ఇసుక, గ్రావెల్ దోపిడీ చేస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. ప్రజల సొత్తును ఇష్టా రాజ్యంగా దోచేస్తున్న మంత్రి కాకాణి, వైసీపీ ప్రజా ప్రతినిధులతో కలెక్టర్, ఎస్పీ, రెవెన్యూ, మైనింగ్ అధి కారులు, పోలీసులు కుమ్మక్కు కావడం సిగ్గుచేటన్నారు. గురువారం నెల్లూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ "అక్రమ మైనింగ్ కు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సొంత మండలమైన పొదలకూరు అడ్డాగా మారింది విరువూరు ఇసుక రీచ్, వరదాపురం మైన్, మరుపూరుతో పాటు మొగళ్లూరు రెవెన్యూ భూముల్లో మైనింగ్ ద్వారా వేల కోట్లు దోచేశారు. వరదాపురంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై గత ఏడాది డిసెంబర్ 2న నేను పోరాటం చేపట్టాను. ఈ రోజుకీ ఎవరిపై కేసు పెట్టలేదు. పూచికపుల్లంత రికవరీ జరగలేదు. మైన్ ప్రాంతంలో వెలుగుజూసిన ప్రమాదకరమైన పేలుడు పదార్థాలకు సంబంధించి చర్యలు లేవు. వీటికి సంబధించి కలెక్టర్ దగ్గర సమాధానమే లేదు మేం సత్యాగ్రహాలు చేసినా, నిరసనలు తెలిపినా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మైనింగ్‌ను ఆపలేమని జిల్లా అధికారులు చేతులెత్తేశారు. కలెక్టర్, ఎస్పీతో పాటు అన్ని స్థాయిల్లోని అధికారులు తాము జీతాలు తీసుకుంటాము, మంత్రి కాకాణికి, వైసీపీ ఎమ్మెల్యేలకు కాళ్లు వత్తుతాం కానీ చర్యలు తీసుకునే దమ్ము తమకు లేదని రుజువు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి మేము ఫిర్యాదు చేసిన తర్వాత కేంద్ర అధికారుల జోక్యం చేసుకోవడంతో వరదాపురంలో తవ్వకాలు ఆపారు. ఆ వెంటనే మొగళ్లూరులోని ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్ మొదలుపెట్టారు. మొగళ్లూరులో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై ఫిబ్రవరి 12న నెల్లూరు కలెక్టరేట్ స్పందనలో కలెక్టర్ కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాం. కానీ చర్యలు లేవు ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత మార్చి 18న మొగళ్లూరులో మైనింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని మేం పరిశీలించాం. ఉదయం 7.55 గంటలకు కూడా మైనింగ్ కొనసాగుతోంది. జీపీఎస్ ఆధారిత ఫొటోలను కలెక్టర్ కు పంపాం. కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత పంపిన ఫొటోలు కావడంతో ఒక అధికారిని మైనింగ్ జరిగే ప్రాంతానికి పంపి మమ అనిపించారు. మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తన సహాయకుడితో పాటు డ్రైవర్ కలిసి మైన్ ను చూసి వెళ్లారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూమిలో వందల కోట్ల విలువైన క్వార్ట్జ్ ను తవ్వేస్తుంటే ఆర్డీఓ, తహసీల్దార్లు స్పందించరంట. సామాన్యులపై ప్రతాపం చూపించే పొదలకూరు పోలీసులు ఈ అక్రమ మైనింగ్ దందాను పట్టించుకోరంట. ఈసీ(ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్) లేకపోయినా ఐదేళ్లుగా విరువూరు ఇసుక రీచ్ లో తవ్వకాలు ఆపలేదు. ఏడాదిగా రాపూరు, సైదాపురం, గూడూరు రూరల్, పొదలకూరు మండలాల్లో పట్టపగలే ప్రజల సొత్తును దోచేస్తుంటే పట్టించుకోని కలెక్టర్ నిన్న చర్యలు తీసుకుంటున్నామంటూ ఒక మెసేజ్ ఇచ్చారు. కానీ తీసుకున్న చర్యలు శూన్యం. ప్రధానంగా సైదాపురంలో ఏడాదిగా యథేచ్ఛగా దోపిడీ జరుగుతుంటే కలెక్టర్, ఎస్పీలకు కళ్లు కనిపించలేదా కాకాణి గోవర్ధన్ రెడ్డి చేస్తున్న అక్రమ మైనింగ్ లో కలెక్టర్, ఎస్పీ భాగాలు పెట్టుకున్నారు. వేల కోట్ల దోపిడీలో భాగస్వాముల య్యారు. వాటాలు ఉండటంతోనే చర్యలు తీసుకునే విషయంలో అధికారులు వెనక్కి తగ్గుతున్నారు. వరదా పురంలో రూ.500 కోట్లు, మరుపూరులో రూ.400 కోట్లు, మొగళ్లూరులో రూ.500 కోట్ల విలువైన క్వార్ట్జ్, విరువూరులో రూ.300 కోట్ల విలువైన ఇసుక లేచి పోయింది. ఈ స్థాయిలో దందా జరుగుతుంటే చూసీ చూడనట్టుండే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఉన్నా ఒకటే, లేకున్నా ఒకటే. అక్రమ దందాలో వాటాలు లేకుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు. ఎందుకు చర్యలు తీసుకోలేకపో యారు. మొగళ్లూరులోనూ ప్రమాదకరమైన పేలుడు పదార్థాలతో బ్లాస్టింగులు చేసి భారీ గుంత ఏర్పరిచారు. జనం సొత్తు ఈ స్థాయిలో దోపిడీ జరుగుతుంటే పట్టించుకునే బాధ్యత అధికా రులకు లేదా. అక్రమ మైనింగ్ సమాచారాన్ని పక్కా ఆధారాలతో పట్టిస్తే చర్యలు తీసుకోని అధికారులు ఐఏఎస్, ఐపీఎస్ ఎలా అవుతారు. ఇంత బరితెగించిన జిల్లా ఉన్నతాధికారులను మా జీవితంలో చూడలేదు. వీరిపై ఎన్నికల కమిషన్ కు కూడా ఫిర్యాదు చేస్తున్నాం. ఈ అధికారుల పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా జరుగుతుందనే నమ్మకం కూడా లేదుత్వరలో టీడీపీ అధికారంలోకి రాగానే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించి ఈ అక్రమాలన్నింటిపై విచారణ జరిపిస్తాం" అని సోమిరెడ్డి హెచ్చరించారు.

## టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన నల్లారి కిషోర్



వాల్మీకిపురం చైతన్యరథం: వాల్మీకిపురం మండలం గండబోయనపల్లి సీనియర్ నాయకులు ధరణి హొటల్ పులి సత్యనారాయణ రెడ్డి అధ్వర్యంలో టీడీపీ జాతీయ నేత, పీలేరు నియోజకవర్గం ఇంచార్జి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చే గురువారం 10 గంటలకు టీడీపీ కార్యాలయాన్ని అట్టహాసంగా రిబ్బన్ కట్టరించి ప్రారంభిచారు.అనంతరం కేకు కట్ చేసి పంచిపెట్టారు. అంతకు ముందు కార్యకర్తలు, అభిమానులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు, తరువాత కిషోర్ కుమార్ రెడ్డి ని, జనసేన అధ్యక్షుదు బెజవాద దినేష్ ని, కంభం నిరంజన్ రెడ్డిని ఆపిల్ పండ్ల గజమాల తో సత్కరించారు. అనంతరం కిషోర్ కుమార్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశ్యించి మాట్లాడుతూ ప్రతీ ఒక్క కార్యకర్త సూపర్ సిక్స్ కార్యక్రమాల గురించి తెలియజేసి టీడీపీ విజయానికి తోడ్పడాలనీ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జనసేన అధ్యక్షులు బెజవాడ దినేష్, పులి సత్యనారాయణ రెడ్డి, కంభం నిరంజన్ రెడ్డి, చింతపర్తి సర్పంచ్ మహిత శేషాద్రి రెడ్డి, ద్వారకనాథ రెడ్డి, జమీర్, సుధాకర్ రెడ్డి, హొటల్ శివ, రామ మోహన్, లక్ష్మి నారాయణ, కువైట్ ఆది, ఫ్యాన్సీ స్టోర్ ఆది, సునీల్, అంజి, బాలాజి, జేకే, చెన్న కేశవ, జన సైనికులు కిషోర్, నవీన్,ప్రభు, గురు ప్రసాద్ చిన్ని , సూరి, విశ్వనాథ్, జాహ్నవి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నేతలతో వేమిరెడ్డి ఆత్మీయ భేటీ

నెల్లూరు, చైతన్యరథం: రాజ్యసభ సభ్యులు, టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గురువారం మాజీ మంత్రి పొంగూరు నారాయణ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఇతర ముఖ్య నాయకులతో కలిసి... జనసేన పార్టీ జిల్లా నేతలతో ఆత్మీయ భేటీ అయ్యారు. నెల్లూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో...జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, నగరాధ్యక్షుడు సుజయ్ బాబులను...వారు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వేమిరెడ్డి, నారాయణ, బీదలను మనుక్రాంత్ రెడ్డి శాలువాలతో సత్కరించారు. రానున్న ఎన్నికలపై సుదీర్ఘంగా చర్చించారు.



## దోపిడీ ఎమ్మెల్యేకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుదాం : కావ్య



కావలి చైతన్యరథం : కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా అరాచకాలకు, దోపిడీలకు పాల్పడిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కావలి అసెంబ్లీ టిడిపి - జనసేన - బిజెపి ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు.వైసీపీ యువ నేత, కాపు నాయకుడు దేవరకొండ శ్రీనివాసరావు గురువారం రాత్రి తెలుగుదేశం పార్టీలో చేరారు.కావలి పట్టణ టిడిపి అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ అధ్యక్షతన ఒకటవ క్లస్టర్ ఇంచార్జి పోతుగంటి అలేఖ్య సమక్షంలో వార్డు ఇన్‌ఛార్జి గుండ్లపల్లి రమణయ్య ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని 2వ వార్డు గాయత్రి నగర్‌లో జరిగిన కార్యక్రమంలో కావ్య క్రిష్ణారెడ్డి దేవరకొండ శ్రీనివాసరావుకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఆయనతో పాటు భారీ ఎత్తున ఆయన అనుచరులు కూడా టీడీపీలో చేరారు. ముందుగా ట్రంక్ రోడ్డు నుండి క్రిష్ణారెడ్డిని పూలవర్షం తో అహ్వానం పలికారు. బాణాసంచా పేలుస్తూ సంబరాలు నిర్వహించారు.శాలువాలతో సత్కారం చేశారు.ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి కేసులు గాని,ఆరోపణలు గాని లేని నాపై ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.నేను మాటల మనిషిని కాదని,అభివృద్ధి చేసే మనిషినని,తెలిపారు.మాటలు తక్కువ,పని ఎక్కువ చేసే మనిషినని అన్నారు.నా జీవితంలో ఎలాంటి మచ్చ లేదని అన్నారు.దొంగే దొంగ దొంగ అన్న చందంగా ఎమ్మెల్యే విమర్శలు చేస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే దోపిడీ ని నిరూపించడానికి నేను సిద్దమని తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజలు ఒక్క అవకాశం కల్పించాలని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రాష్ట్రాభివృద్ధి కోసమే పొత్తు

**స్పష్టం చేసిన టీడీపీ ఎంపీ కె. రామ్మోహన్ నాయుడు**

శ్రీకాకుళం (చైతన్యరథం): రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల పొత్తు రాజకీయ పొత్తు కాదని, రాష్ట్రాభివృద్ధి కోసమేనని ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. మూడు పార్టీల కూటమిని చూసి అధికార పార్టీ భయపడుతోందని, అందుకే రాకీయ పొత్తు అని విమర్శలు చేస్తోందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో 20 ఏళ్లు వెనుకకు పోయిందని, రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టాలంటే ప్రధాని మోదీ, చంద్రబాబుతోనే సాధ్యమని జనసేన పార్టీ అధినేత గ్రహించే పొత్తులోకి వెళ్లారన్నారు. రాష్ట్రంలో మూడు పార్టీల పొత్తుకు ప్రజల ఆశీస్సులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400 ఎంపీ సీట్లనుచ రాష్ట్రంలో 160 ఎమ్మెల్యే సీట్లను సాధించడం ఖాయమన్నారు. వలంటీర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, లేకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. రాష్ట్రంలో పవనాలు మూడు పార్టీల కూటమివైపే వీస్తున్నాయని చెప్పారు. ఎంపీతో పాటు దాసునాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అనకాపల్లి రంగ, నాయకులు బలగ శంకరభాస్కర్, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనకు మొదలైన అంతిమ ఘడియలు

- మాట తప్పిన వ్యక్తికి ఓటు అడిగే హక్కులేదు - అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు







**టెక్కలి (చైతన్యరథం):** వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని, దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న జగన్ పాలనకు అంతిమ ఘడియలు వచ్చేశాయని మరికొద్ది రోజుల్లో ప్రజా ప్రభుత్వం రాబోతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ఈ మేరకు గురువారం నియోజకవర్గంలోని సంతబొమ్మాళి మండలం లింగూడు పంచాయతీ, ఎమ్. సున్నాపల్లి, కొలిసూరుపల్లి, టెక్కలి మండలం మేఘవరం తదితర పంచాయతీలకు చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి అచ్చెన్న పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ పాలనపై సొంత పార్టీలోని నేతలకే నమ్మకం లేదని, కాబట్టే అక్కడున్న నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీల్లోకి మారిపోతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేయడానికే జగన్ అధికారంలోకి వచ్చారని, ప్రజలకు సేవ చేసేందుకు కాదని అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడం చేతగానీ దద్దమ్మ జగన్ అని మండిపడ్డారు. టీడీపీ కూటమి అధికారంలో వచ్చిన వెంటనే జగన్ దోచుకున్న సంపదను రికవరీ చేస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు అని ప్రజలపై జగన్ మోపిన భారాలు పూర్తిగా తగ్గిస్తామని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన పోవాలంటే టీడీపీ కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ పాలనలో పన్నుల వాత లేదని, ఆర్టీసీఛార్జీలు, నిత్యావసర ధరలు పెంచి పేదవాడి బతుకు చితికిపోయే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. మద్యపాన నిషేధమని చెప్పి జగన్ మాట తప్పారని, మాట తప్పిన వ్యక్తికి ఓటు అడిగే హక్కులేదని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీలో తగిన గౌరవం లేదు



- వరదరాజులరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేత రఫీక్

**ప్రొద్దుటూరు (చైతన్యరథం):** వైసీపీలో కష్టపడి పనిచేసిన తమకు తగిన గౌరవం లేదని, అక్కడి నాయకత్వంతో అనేక ఇబ్బందులు వచ్చాయని వైసీపీ నేత రఫీక్ వ్యాఖ్యానించారు. గురువారం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు నందు మైనార్టీ నాయకుడు గఫార్ ఆధ్వర్యంలో రాజుపాలెం మండలం టీడీపీ మాజీ అధ్యక్షుడు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో టీడీపీ నేత వరదరాజులరెడ్డి సమక్షంలో రఫీక్ అతని అనుచరులు టీడీపీలో చేరారు. వారికి వరదరాజుల రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వైసీపీలో నాయకుల్లో రాజకీయ సంస్కృతి అసలు లేదని, ప్రతిపక్షాలను తిడితినే అక్కడ మనుగడ ఉంటుందని, అలా సిగ్గువిడిచి బూతులు తిట్టేవారినే జగన్ అక్కున చేర్చుకుంటున్నారని ఈ దోరణి నచ్చకే అనేక మంది ఆ పార్టీని వీడి టీడీపీలో చేరుతున్నారని వరదరాజుల రెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రొద్దుటూరులో అభివృద్ధి జరగాలన్న... శాంతిభద్రతలు ఉండాలన్న వరదరాజులరెడ్డి ఎమ్మెల్యేగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యం శెట్టిని టీడీపీలోకి ఆహ్వానించిన పుట్టా



**మైదుకూరు (చైతన్యరథం):** ఖాజీపేట మండలంకు చెందిన సీనియర్ నాయకులు సత్యం శెట్టి (కలెక్టర్ సత్యం)ని మైదుకూరు నియోజకవర్గం తెదేపా అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ వారి నివాసం నందు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మీ సేవలు పార్టీకి వినియోగించుకొని మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపురం గౌస్, మున్నా,రాకెట్ రఫీ, ఫజల్,ఓబులేసు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యత మనదే : తోయక జగదీశ్వరి



**కురుపాం (చైతన్యరథం):** రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యత మనందరిపైనా ఉందని.. అది సక్రమంగా ఓటు హక్కుతో వినియోగించుకోవాలని భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో టీడీపీ - బిజెపి - జనసేన ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా , కురుపాం అసెంబ్లీ నియోజకవర్గంలో కురుపాం మండలం, గుమ్మిడిగూడ పంచాయతీలో గుజ్జిపాడు ,సింగుపురం,సంగెడ్డా గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ అంశాలను తోయక జగదీశ్వరి ఇంటింటికి కి వెళ్లి ప్రజలకి వివరించారు.మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి కొళాయి ఇప్పిస్తామన్నారు.

అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యం అన్నారు.అందరూ సైకిల్ కి గుర్తు కి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికారి ప్రతినిధి కె.రంజిత్ కుమార్,ఎస్.చంద్ర రావు, మాజీ సర్పంచ్ ఎన్.మహేష్ ,రాష్ట్ర టిఎన్ఎస్ ఫ్ మీడియా కోఆర్డినేటర్ సుకేష్ పండా , కె.బుజ్జి, బి.గౌరయ్య ,వెంకట రావు, కె.శ్రీను , కర్రి శ్రీను, ప్రశాంత్,ధను ,ఎ.రమేష్, కె.సీతారాం, చిన్నా, సంతు , ఎ.సాయి, బి.గంగులు ఎన్.సూకరాజు , బి.కేశ్వరరావు, ఎమ్.సన్యాసిరావు, వి.చంద్రరావు, ప్రవీణా ఎమ్.కళావతి , బి.శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పా కుటుంబ పాలన నుండి ప్రజలకు త్వరలో విముక్తి

- ఆర్యవైశ్యుల అభివృద్ధికి కట్టుబడి ఉంటా - మాజీమంత్రి టీడీపీ నేత ఎన్ ఎండి ఫరూక్



**నంద్యాల (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యుల అభివృద్ధికి కట్టుబడి ఉందని మాజీ మంత్రి నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.ఎండి ఫరూక్ వ్యాఖ్యానించారు. బుధవారం నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వైసీపీకి చెందిన తిరువీధి ప్రసాద్, తిరువీధి మణికంఠ వారి కుటుంబ సభ్యులతో 4, 11 వార్డుకు చెందిన 300 మంది వైసీపీ నాయకులతో కలుపుకొని టీడీపీలో చేరారు. వారికి ఎన్.ఎండి ఫరూక్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు తులసి రెడ్డి, ఏవి.ఆర్ ప్రసాద్, నంద్యాల టీడీపీ జిల్లా కార్యదర్శి ఎన్.ఎండి ఫిరోజ్ టీడీపీ కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్.ఎండి ఫరూక్ మాట్లాడుతూ... నంద్యాలలో వైసీపీ ఖాళీ అవడం ఖాయమని, టీడీపీ నిండుకుండలా కళకళలాడుతుందన్నారు. శిల్ప కుటుంబాన్ని నమ్మి మోసపోయిన వారే శిల్ప కుటుంబాన్ని కొండ సుంకేసులకు పంపుతారని అన్నారు. నంద్యాలలో ఆర్యవైశ్య కుటుంబాలు కోట్లు విలువ చేసే స్థలాలు ఉన్నాయని ఎన్నో స్థలాలను వారు స్వచ్ఛందంగా స్కూళ్లకు , కాలేజీలకు , హాస్పటల్లకు ఇచ్చారని కానీ శిల్ప కుటుంబం ఒక సెంటైనా ఇచ్చిందని ప్రశ్నించారు? శిల్ప సహకారంతో ఆర్యవైశ్యుల వ్యాపారాలను దెబ్బతీస్తున్నారని, మున్సిపల్ ఎన్నికలలో ఒక ఆర్యవైశ్యుడు నిలబడితే వారిని అనేక ఇబ్బందులకు గురి చేశారు అన్నారు. తిరువీధి కుటుంబ సభ్యులు 20 సంవత్సరాలుగా శిల్ప కుటుంబాన్ని నమ్ముకొని ఉంటే వారికి మొండిచేయి చూపించారన్నారు. రాబోయే ఎన్నికలలో టీడీపీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడుని సీఎం చేసుకొని నంద్యాలలో ఎన్.ఎండి ఫరూక్‌ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే నంద్యాలను అభివృద్ధి చేయడంలో ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగార్జున, మాజీ కౌన్సిలర్లు చింతల సుబ్బరాయుడు, హనీఫ్, నంద్యాల టీడీపీ పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, జనసేన నాయకులు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి,నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి జయసూర్య అధ్వర్యంలో పగిద్యాల మండలం నెహ్రూనగర్ గ్రామంలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు.

# అధికార పార్టీ బరితెగింపులపై దృష్టి పెట్టండి

- ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తెలుసుకోండి
- ఎక్కడ ఏ చిన్న తప్పు ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయండి
- పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు



**రాప్తాడు (చైతన్యరథం):** ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకుల బరితెగింపు కనిపిస్తే వెంటనే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గ టీడీపీ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు ముఖ్య నాయకులతో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇకనుంచి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రచార కార్యక్రమానికి మనకు చాలా సమయం దొరికిందని.. ఇక ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా బాబు సూపర్-6, శంఖారావం తదితర కార్యక్రమాల నిర్వహణ గురించి కొన్ని సూచనలు చేశారు. ఎక్కడ ప్రచారం నిర్వహించిన కచ్చితంగా స్థానికంగా ఉన్న ఎన్నికల అధికారి నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆన్ లైన్ పోర్టల్ వివరాల గురించి కూడా సునీత వివరించారు. ప్రచారంలో ఎన్నికల కమిషన్ సూచించిన నియమాలను మనం కచ్చితంగా పాటించాలన్నారు. అదే సమయంలో అధికార పార్టీ నాయకులు చేసే కార్యక్రమాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా అధికారులు ప్రభుత్వ సిబ్బంది ఎవరైనా వైసిపి తరఫున ప్రచారంలో పాల్గొంటే వాటి గురించి ఆధారాలతో ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన కూడదని.. ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఎక్కడైనా వాలంటీర్లు ప్రచార కార్యక్రమంలో పాల్గొంటే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. ఇకనుంచి ప్రతి నిమిషం మనకు చాలా ముఖ్యమైనదని.. ఎవరూ నిర్లక్ష్యంగా ఉండవద్దని సునీత సూచించారు.

## గోరంట్ల మండలంలో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసిన సవితమ్మ

- ఘన స్వాగతం పలికిన గోరంట్ల ప్రజానీకం
- వైసీపీ వీడి 80 కుటుంబాలు టీడీపీలోకి చేరిక



**పెనుకొండ (చైతన్యరథం) :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కేంద్రంలో ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ నందు పెనుకొండ నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఆధ్వర్యంలో గోరంట్ల మండల విస్తృతస్థాయి సమావేశ కార్యక్రమంలో నిర్వహించారు. గోరంట్ల మండల ప్రజలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, భవిష్యత్తు గ్యారంటీ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు సవితమ్మ పిలుపునిచ్చారు. అనంతరం వైసీపీ పార్టీ నుండి 80 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లోకి చేరగా వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలో సవితమ్మ ఆహ్వానించారు. నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ,కార్యక్రమంలో గోరంట్ల మండల కన్వీనర్ రాష్ట్ర ,జిల్లా స్థాయి నేతలు మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు , సర్పంచ్ ల మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీ లకు, వార్డు మెంబర్లకు మాజీ వార్డు మెంబర్లకు, వివిధ పదవుల్లో ఉన్న నేతలకు ,క్లస్టర్ ఇంచార్జి, యూనిట్ ఇంచార్జి, బూత్ ఇంచార్జి లకు , అలాగే పార్టీ అనుబంధ సంఘాలైనా తెలుగు యువత, తెలుగు మహిళా కమిటీ, ఐటీడీపీ, ప్రొఫెషనల్ వింగ్ , ముస్లిం మైనారిటీ కమిటీ, అంగన్వాడీ కమిటీ ,పట్టణ , మండల, గ్రామ స్థాయి కమిటీ లకి,వివిధ స్థాయిలో ఉన్న జనసేన కమిటీ లకు ఇతర పదవుల్లో ఉన్న నేతలకు తెలుగుదేశం పార్టీ, జనసేన కార్యకర్తలకు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పూతలపట్టు టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

- మురళీమోహన్ సమక్షంలో పార్టీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

**పూతలపట్టు (చైతన్యరథం):** వైసీపీ నుండి తెలుగుదేశంపార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకూ పూతలపట్టు నియోజకవర్గంలో ఏ అభ్యర్థి పర్యటించని విధంగా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మురళిమోహన్ నేను ఉన్నానే భరోసా ఇస్తుండడంతో ప్రజలకు భరోసా లభించినట్లు అయింది. నేడు అనేక మంది వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారు. గురువారం యాదమరి మండలం, మాదిరెడ్డిపల్లె పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మురళిమోహన్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో యాదమరి మండల అధ్యక్షులు మురాజీ యాదవ్, జనరల్ సెక్రటరీ రఫీ, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి విజయేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో మాదిరెడ్డిపల్లె పంచాయతీలోని నాలుగు గ్రామాలకు చెందిన దాదాపు 35 మంది ప్రముఖులు మురళిమోహన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మురళిమోహన్ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చంద్రగిరిలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా వలసలు



- ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటా... పులివర్తి నాని

**చంద్రగిరి (చైతన్యరథం):** చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గత ఐదేళ్ల నుంచి చేస్తున్న ప్రజా ఉద్యమాలకు, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరామని పలువురు పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండలం, తనపల్లిలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో గురువారం పులివర్తి నాని సమక్షంలో టి.వెంకట ముని ఎక్స్ వార్డ్ మెంబర్, పి.ఓబులేసు రిటైర్డ్ సిఐ, ఎస్.ప్రసాద్, పి.వెంకటేష్, కే.సూరి, ఈ.వెంకటేష్, పి.శ్రీధర్ రెడ్డి, సీఎం చంద్రబాబు, టీ.ప్రసాద్, బి.సూరిబాబు, ఎం.రమణ, యన్.నాగరాజు, ఎం.మురుగేష్, వై.రఘు, టి.లక్ష్మీ దేవి ఎక్స్ వార్డ్ మెంబర్, ఈ.గౌరీ, ఎస్.సంధ్య, ఏ.విజయలక్ష్మి, జి.రాజి, ఎం.పద్మమ్మ, ఎస్.లత, పీ.తులసి, కే.భారతమ్మ, ఏ.లక్ష్మి, కె.లక్ష్మి, కె.నాగమణి, ఎం.సావిత్రమ్మ, కే.రాజమ్మ వీరితో పాటు మొత్తం 35 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పులివర్తి నాని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... తాను అందరికీ అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు పూర్తి అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారికి పులివర్తి నాని సూచించారు.

## చందకచర్లలో ఎన్నికల ప్రచారం ప్రారంభం



- ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్

**మడకశిర (చైతన్యరథం):** నియోజకవర్గంలో చందకచర్ల గ్రామంలో తెలుగుదేశం జనసేన భాజాపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు ,జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ ఆదేశాల మేరకు..మడకశిర చందకచర్ల గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, అనంతరం ఎన్నికల ప్రచారం తెలుగుదేశం ,జనసేన, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.సునీల్ కుమార్ ప్రారంభించారు.. అశేష జన వాహిని మధ్య మంగళహారతులిచ్చి మహిళలు దీవెనలిచ్చారు. చందకచర్ల వైఎస్ఆర్సిపి సర్పంచ్ ప్రభావతి బాయ్, అగలి మాజీ జెడ్పిటిసి రామకృష్ణ యాదవ్, అనుచర గణాలకు పసుపు కండువా వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించిన డాక్టర్ సునీల్ కుమార్ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలన్న వైఎస్ఆర్సిపి సర్పంచ్ తెలుగుదేశం జనసేన భాజపా అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చాగలమర్రి టౌన్ లోని చింతలచెరువు రోడ్ (బూత్ నెంబర్ 211) లో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన బాబు సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ పథకాలను భూమా అఖిలప్రియ వివరించారు.

## కొలిమిగుండ్ల మండలంలో క్లీన్ స్వీప్ అవుతున్న వైసీపీ

- బీసీజేఆర్‌కు మద్దతుగా టీడీపీలో చేరిన మరో 45 కుటుంబాలు



**బనగానపల్లె (చైతన్యరథం):** కొలిమిగుండ్ల మండలంలో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా క్లీన్ స్వీప్ అవుతుందని బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో బివి పక్కిరా రెడ్డి ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం, నందిపాడు గ్రామానికి చెందిన 45 కుటుంబాలు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో వైస్సార్సీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి జనార్ధన్‌రెడ్డి పార్టీ కండువాలో పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని, అందరం కలిసి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. టీడీపీలో చేరిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. ఎవరి గౌరవంనకు ఇబ్బంది కలగకుండా అందర్నీ గౌరవించడం జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలుపుతున్నామన్నారు. చేరిన నాయకులు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు వలనే రాష్ట్రం, బీసీ జనార్ధన్ రెడ్డి వల్లనే బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందుతాయని, ఇంకా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతోనే ఆంధ్ర రాష్ట్రానికి నిజమైన సంక్షేమం వస్తుందని వైసీపీని వీడి టీడీపీలో చేరడం జరిగిందని తెలిపారు. మండల టీడీపీ నాయకులు గ్రామ టీడీపీ శ్రేణులు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

# సంపద సృష్టి చంద్రబాబుతోనే సాధ్యం !

- దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి
- పిలుపునిచ్చిన టీడీపీ నేత బొండా ఉమా

**విజయవాడ (చైతన్యరథం):** తెలుగుదేశంపార్టీకి మాత్రమే సంపద పెంచడం, అభివృద్ధి చేయడం తెలుసునని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. గురువారం నియోజకవర్గం పరిధిలోని 24వ డివిజన్ శికామణి సెంటర్ వద్ద నుంచి రెడ్ సర్కిల్ వరకు సెంట్రల్ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ విడుదల చేసిన మిని మ్యానిఫెస్టోలని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాము అధికారంలో ఉండగా నియోజకవర్గంలోని జరిగిన అభివృద్ధే తప్ప... వైసీపీ పాలనలో ఒక్క శాతం కూడా పనులు ముందుకు సాగలేదన్నారు. చంద్రబాబు అనుభవమున్న వ్యక్తి, పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన వ్యక్తి అని వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుందన్నారు. జనసేన- టీడీపీ కలయికతో వైసీపీ నేతల గుండెల్లో దడ మొదలయ్యిందని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నిత్యావసర ధరలు పప్పు, ఉప్పు, సరుకులు అన్ని ఆకాశాన్ని అంటుతున్నాయి అని, తెలుగుదేశం ప్రభుత్వంలో 500 రూపాయలు వచ్చే విద్యుత్ ఛార్జీలు నేడు రూ. 2,000 వరకు వస్తున్నాయని అన్నారు. ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్తపై పన్ను, మరుగుదొడ్డి పన్ను ఇలా అన్నింటపై పన్నులేసి ప్రజల్ని దోచుకుంటున్నారని అన్నారు. నవరత్నాల పేరుతో ప్రజల్ని బురిడి కొట్టించిన జగన్ రెడ్డి... గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలైయాయన్నారు. రాష్ట్రంలో



ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు.

జనసేనపార్టీ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ మాట్లాడుతూ... జగన్ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఒక్కఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్... మరోసారి ప్రజల్ని మభ్యపెట్టేందుకు ప్రజల మధ్యలోకి వస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అ మలు చేయులేని జగన్ కు వచ్చే ఎన్నికల్లో ఓట్లు అ డిగే అర్హత లేదన్నారు. వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని, కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత వెంకటేశ్వరరావు మాదిగ, డివిజన్ అధ్యక్షులు ఇజ్జాడ దుర్గారావు, బత్తుల అప్పారావు, గడ్డం రాజు, గాజుల రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## అనుయాయులకు సర్కార్ భారీ చెల్లింపులు

- అస్మదీయ కాంట్రాక్టర్లకు అడ్డగోలుగా వేలకోట్ల దోపిడీ
- ఫిఫో నిబంధనలు పక్కనపెట్టి నచ్చిన వారికి చెల్లింపులు
- మండిపడ్డ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



**మైలవరం (చైతన్యరథం):** అస్మదీయులైన కాంట్రాక్టర్లు, వెండర్లు, సప్లయర్లకు బంపర్ అఫర్ ఇచ్చి కమీషన్ల దందాకు సీఎం జగన్మోహన్‌రెడ్డి తెరలేపారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ముందు వచ్చిన వారికి ముందు' (ఫిఫో) అనే నియమాన్ని ఆర్థికశాఖ తుంగలో తొక్కిందని మండి పడ్డారు. తమకు నచ్చిన వారికి మాత్రమే బిల్లులు చెల్లిస్తోందని ఆరో పించారు. వైసీపీ పార్టీకి అస్మదీయులైన కాంట్రాక్టర్లు, వెండర్లు, సప్ల యర్లకు బంపర్ ఆఫర్ ఇచ్చేశారని, ఎన్నికల తర్వాత సర్కారు మారితే సొమ్ములకు గ్యారెంటీ లేదని, ఇప్పుడే 'సెటిల్' చేసేస్తున్నారని వ్యాఖ్యా నించారు. అంతా అడ్డగోలుగా... ఇష్టారాజ్యంగా! బిల్లుల చెల్లిం పు వ్యవహారాలు వారి కనుసన్నల్లోనే ఈ తతంగం జరుగుతోందని దుయ్యబట్టారు. కోడ్ రావడానికి పది రోజుల ముందు నుంచే ఈ చెల్లింపు జాతర మొదలైందని, భారీగా కమీషన్లు దోచుకొని ఈ డబ్బు ను ఎన్నికల్లో వెదజల్లేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంద న్నారు. టెండర్లు పిలవకుండానే రూ.650 కోట్ల విద్యా కానుక కాంట్రాక్టును అస్మదీయులకు నామినేషన్ పద్ధతిలో దోచిపెట్టారని ఆరోపించారు. అప్పులు తెచ్చి మరీ కేవలం ఎంపిక చేసిన కాంట్రా క్టర్లకు బిల్లులు దోచిపెడుతున్నారని దేవినేని ఉమా పేర్కొన్నారు. దీనిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని దేవినేని ఉమా డిమాండ్ చేశారు.

## తానా ఫౌండేషన్ సహకారంతో రంగన్నగూడెంలో కళ్ళజోళ్ళ పంపిణీ



- 14 మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు

**గన్నవరం (చైతన్యరథం):** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో ఇటీవల తానా ఫౌండేషన్ సహకారంతో ఉయ్యూరు రోటరీ కంటి హాస్పటల్ ద్వారా తానా కార్యదర్శి రాజా కసుకుర్తి దాతృత్వంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మందికి కంటి వైద్య పరీక్షలు చేసి 80 మందికి కళ్లజోళ్లు, 14 మందికి శస్త్ర చికిత్సలు చేసే నిమిత్తం సిఫార్సు చేశారు. గురువారం ఉదయం రంగన్నగూడెం కమ్యూనిటీ హాల్లో జరిగిన ఒక కార్యక్రమంలో ఉయ్యూరు రోటరీ కంటి హాస్పిటల్ వారు ఉచితంగా పంపించిన 80 కళ్ళజోళ్లను లబ్ధిదారులకు గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగా మణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ చేతులమీదుగా వాటిని లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఉయ్యూరు రోటరీ కంటి హాస్పటల్ వారి వాహనంలో 14 మందికి శస్త్ర చికిత్సలు చేసే నిమిత్తం పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో తానా ఫౌండేషన్ సేవలు అభినందనీయం అని గ్రామస్తులు భవిష్యత్తులో కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ఆళ్ళ గురవయ్య,కసుకుర్తి నాగభూషణం, పుసులూరు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## కె.వి.రత్నం పార్థివ దేహానికి నివాళులర్పించిన బీద రవిచంద్ర



**నెల్లూరు (చైతన్యరథం):** రత్నం విద్యాసంస్థల వ్యవస్థాపకులు, విద్యావేత్త కె.వి.రత్నం పార్థివదేహానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్ నివాళు లర్పించారు. గురువారం హరనాథ పురంలోని కె.వి.రత్నం కుటుంబ సభ్యులను బీద పరామర్శించారు. విద్యావేత్త, రత్నం విద్యాసంస్థల అధినేత కేవి రత్నం అంచెలంచెలుగా ఎదిగి ఎంతో మంది విద్యాదానం చేశారని అన్నారు. గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు చిన్నారి హార్ట్ ఫౌండేషన్ ద్వారా సొంత నిధులతో గుండె శస్త్రచికిత్సలు చేయించారని, అలాంటి మంచి మనిషి నేడు మన మధ్యలేకపోవడం బాధాకరమని రవిచంద్రయాదవ్ పేర్కొన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ : ముత్తుముల

- టీడీపీ నాయకుడు మునయ్య అంతక్రియల్లో పాల్గొన్న అశోక్ రెడ్డి
- రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందచేత
- బాధిత కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు
- తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా ఉంటుందని హామీ



**గిద్దలూరు (చైతన్యరథం) :** టీడీపీ కార్యకర్త మునయ్యపై జరిగిన దాడిలో దోషులను కఠినంగా శిక్షించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలం, సంజీవరాయుని పేట పంచాయతీలోని పరమేశ్వర్‌నగర్‌లో ఈ నెల 18వ తేదీన స్థానిక వైసీపీ నాయకులు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడిన టీడీపీ నాయకుడు పాముల మునయ్య హైదరాబాద్ వైద్యశాలలో మృతి చెందాడు. గత రాత్రి భౌతికకాయం వారి నివాసానికి చేరుకోగా, గురువారం ఉదయం టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి మునయ్య భౌతికకాయానికి టీడీపీ జెండా కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కింజారాపు అచ్చెన్నాయుడు ఫోన్ ద్వారా పరామర్శించి తెలుగుదేశం పార్టీ కుటుంబానికి అన్నీ విధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ మునెయ్యను హత్య చేసిన వైసీపీ నాయకులను, వారి వెనుక ఉండి నడిపించిన సూత్రదారులను కఠినంగా శిక్షిం చాలని, ప్రశాంతంగా ఉన్న గిద్దలూరు నియోజకవర్గంలో హత్యా రాజకీయాలకు తెరలేపిన వారిని నియోజకవర్గ ప్రజలు ఉపేక్షిం చరని, ఇలాంటి చర్యలకు పాల్పడింది ఎంతటి వారు అయిన పోలీసుశాఖా వారు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోషులను శిక్షించే వరకు తెలుగుదేశం పోరాటం చేస్తుందన్నారు. మునయ్య సతీమణికి అశోక్ రెడ్డి రూ. 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి, అనంతరం మునయ్య అంతక్రియల్లో పాల్గొని పాడే మోసి కార్యక్రమం చివరి వరకు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాది మంది పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన శ్రీనివాసరెడ్డి

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట (చైతన్యరథం):** జగ్గయ్యపేట మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన అధికార వైసీపీ నాయకుడు కామిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి విధానాలు నచ్చక గురువారం రాష్ట్ర గ్రీవెన్స్‌సెల్ కొకన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ కోసాధికారి శ్రీరాం తాతయ్య సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి తాతయ్య సాధారంగా ఆహ్వానించారు. జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలు చూడలేక అనేక మంది నేడు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరుతున్నారని అన్నారు. వైసీపీ పాలనలో ఈ ఐదేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. రోజు రోజుకు దోపిడీ పెరిగిపోయిందన్నారు. ప్రజల గురించి ఆలోచించాల్సిన ప్రభుత్వం... అన్ని రంగాల్లో వెనుకబడేందుకు కారణమైందన్నారు. ఉచితాల వల్ల ప్రయోజనం ఉండదని, దాని బదులు ఉపాధి చూపితే ప్రజల జీవితాలు మెరుగుపడతాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ళూరి వెంకట కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్లంగి సాంబశివారెడ్డి, రాంబాబు, రాఘవ, గోపి, నాగరాజు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# జగన్ భక్త పోలీసుల తీరు ఇకనైనా మారాలి

## - మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట (చైతన్యరథం):** ముగ్గురు ఎస్పీలకు ఎన్నికల సంఘం ప్రశ్నలతో అయినా జగన్ భక్త పోలీసుల తీరు మార్చుకుంటే మేలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. గిద్దలూరు, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో జరిగిన రాజకీయ హత్యలు, మాచర్లలో వాహనాలు తగలబెట్టడం వంటి ఘటనలపై ఎస్పీలు స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని ఈసీ ఆదేశించడంలో తీవ్రతను ఇకనైనా వారు అర్థం చేసుకోవాలన్నారు. ఈసీ శ్రీముఖాలతో అయినా ప్రకాశం, పల్నాడు, నంద్యాల జిల్లాల ఎస్పీలు పరమేశ్వర్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, కె.రఘువీరారెడ్డిలు వైకాపా భక్తి మత్తు నుంచి బయటపడి విధినిర్వహణపై దృష్టి పెట్టాలని సూచించారు. కోడ్ వచ్చిన దగ్గర నుంచి జిల్లాల్లో ఎలాంటి అవాంఛనీయ, హింసాత్మక ఘటనలు జరిగినా ఎస్పీల్నే బాధ్యుల్ని చేస్తామని ఎన్నికల సంఘం ముందే ప్రకటించినా ఇప్పటికీ వైకాపా అరాచకాలకు కొమ్ము కాస్తుండడమే దారుణమైన విషయమని ఆయన ధ్వజమెత్తారు. పల్నాడు వంటి అత్యంత సమస్యాత్మక ప్రాంతానికి ఎస్పీగా ఉన్న వ్యక్తి కూడా ఈ జాబితాలో ఉండడం మరింత ఆందోళన కలిగిస్తోన్న విషయమన్నారు. పోలీసులతో పాటు మిగిలిన అధికారులు కూడా కోడ్ అమల్లోకి వచ్చిన విషయాన్ని ఇకమీదటైనా గమనంలో పెట్టుకోకపోతే తర్వాత వారంతా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల సంఘం పదేపదే చెప్పినా రాజకీయ కార్యక్రమాల్లో జోక్యం చేసుకుంటున్న వాలంటీర్ వ్యవస్థపై కూడా మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు ప్రత్తిపాటి.

# దోచుకోవడం దాచుకోవం తప్ప ఏనాడైనా ప్రజా సేవ చేశారా?

- లోకల్ నాన్ లోకల్ ఎవరో వచ్చే ఎన్నికలలో ప్రజలే చెబుతారు
- రెండు సార్లు గెలిచిన ఆర్కే నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు
- మండిపడ్డ టీడీపీ అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి



**మంగళగిరి (చైతన్యరథం):** కాండ్రు కుటుంబం ఆస్తులు పెంచుకోవడం తప్ప ప్రజా సేవ మరిచిన మీకు వచ్చే ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి ధ్వజమెత్తారు. తాడేపల్లిలో జరిగిన వైసీపీ ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెన్ భవన్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ 10 సంవత్సరాలు ఏ కలుగులో దాక్కున్నావు మంగళగిరి నట శిరోమణి అని ప్రశ్నించారు. ప్రజా జీవితానికి దూరంగా ఉంటూ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి సాయం చేయని నువ్వు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కనీసం అధికారంలో ఉన్నప్పుడైనా ఎవరికైనా మేలు చేశారా అని నిలదీశారు. పిల్లికి కూడా భిక్షం పెట్టని కుటుంబం మీది అంటూ ఆరోపించారు. ఎమ్మెల్యేగా పనిచేసిన చేసిన నీకు లోకల్ - నాన్ లోకల్‌కి తేడా తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నరు. కనీసం ఇక్కడ ఓటు లేని ఆర్కే లోకలా..నాన్ లోకలా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాండ్రు కమల లోకల్ నాన్ లోకల్ కథలు వడ్డించి వారుస్తున్నారు సిగ్గులేదా అని అన్నారు. ఇప్పుడు పోటీలో ఉన్న మీ కూతురు కానీ, నీ అల్లుడు కానీ, నీ వియ్యంకుడు మురుగుడు కానీ సొంత కులానికి ఏ నాడు సాయం చేయలేదని చెప్పారు. ఆర్కే నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదన్నారు. ఆర్కే నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా దోచుకోవడమే ధ్యేయంగా పనిచేశారని ఆరోపించారు. ఆర్కే ఇసుక దోపిడీని క్వారీలోకి వెళ్ళి స్వయంగా బయటపెట్టామని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచేటప్పుడు నీకు, ఓడేటప్పుడు బీసీలకా కరకట్ట కమల హాసన్ అంటూ ఎద్దేవా చేశారు.

మాజీ కౌన్సిలర్ కాటబత్తుని నిర్మల మాట్లాడుతూ... లోకల్, నాన్ లోకల్ ఎవరో వచ్చే ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలిచిన ఆరునెలల్లో ఇళ్ల పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చిన ఆర్కే ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. మహానాడులో కృష్ణానది రిటైనింగ్ వాల్ కడతానని ఆర్కే వారిని నిండా ముంచారన్నారని విమర్శించారు.

ముగ్గురోడ్డు ప్రాంతంలోని నివాసితులకు రైల్వే అధికారులు నోటీసులు ఇస్తే ప్రతిపక్షాలు స్పందించే వరకు ఎక్కడ దాక్కున్నావ్ అంటూ ఆర్కేను ఉద్దేశిస్తూ ప్రశ్నించారు. కనీసం ముఖ్యమంత్రి ఇంటి ప్రక్కనే ఉన్న బ్రిడ్జి నిర్మాణం కూడా చేయలేకపోయారన్నారు. జగన్ మంగళగిరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ప్రెస్‌మీట్ పెట్టి ఏడ్చిన నీవు ఏ మొహం పెట్టుకొని ఓట్లు వేయమని అడుగుతున్నావని ఆర్కేను నిలదీశారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో ఒక్క వైసీపీ కార్యకర్తకైనా న్యాయం చేశావా అని ప్రశ్నించారు. కాంట్రాక్టులు అన్ని తన బినామీలతోనే మంగళగిరి ప్రజా ధనాన్ని దోచుకున్నారని విమర్శించారు.

# దోపిడియే లక్ష్యంగా జగన్ పాలన

## - అడ్డుకోవాలని పిలుపునిచ్చిన టీడీపీ నేతలు



**అమలాపురం (చైతన్యరథం):** టీడీపీ- జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి వైసీపీ నుంచి అనేక మంది యువకులు నిమ్మకాయ రాజా ఆధ్వర్యంలో 50 మంది టీడీపీలో చేరారు. వారికి పార్లమెంట్ ఇన్ ఛార్జ్ గంటి హరీష్ మధూర్, జనసేన పార్టీ నేత దాట్ల బుచ్చిబాబు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం గంటి హరీష్ మధూర్ మాట్లాడుతూ... కోనసీమ జిల్లాను సమస్యలు లేని జిల్లాగా నాడు బాలయోగి తీర్చిద్దారని, నేడు వైసీపీ పాలనలో జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసి వైసీపీ నాయకులు దోచుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. రహదారులు అధ్వానంగా మారాయని, కనీసం తట్ట మట్టి వేసిన పాపాన పోలేదన్నారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలతో రద్దీగా ఉండే ఆర్ అండ్ బీ రహదారులు సైతం దెబ్బతిని గోతులుగా మారిన పట్టించుకునే నాథుడే కరువయ్యారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలపై దృష్టిసారించి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామన్నారు. జనసేన నేత బుచ్చిబాబు మాట్లాడుతూ... వైసీపీ ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని, దోచుకోవడమే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతి వనరులను కొల్లగొడుతున్న వైసీపీ రౌడీ మూకలు ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతూ రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్న వైసీపీకి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నయా భకాసురుడు ఎమ్మెల్యే



- దోపిడీకి గేట్లెత్తేసిన ఎమ్మెల్యే కైలే అనిల్
- ఇసుకాసురుడి దోపిడీకి కుదేలవుతున్న కృష్ణా తీరం
- దీపముండగానే ఇల్లు సర్దుకునే రీతిలో దోపిడీకి తెగించాడని ధ్వజమెత్తిన వర్ల కుమార్ రాజా

**పామర్రు (చైతన్యరథం):** దీపం ఉండగానే ఇల్లు సర్దుకోవాలనే రీతిలో ఎమ్మెల్యే ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. ఈ మేరకు పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎమ్మెల్యే కైలే అనిల్ సిగ్గు, శరం వదిలేసి మరీ కృష్ణా నదిలో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. ట్రంకు పెట్టెతో బాపులపాడు నుండి వలస వచ్చిన ఎమ్మెల్యే కైలే అనిల్ ప్రజా సంపద దోచుకుంటూ వేల కోట్లు వెనకేశాడు. ప్రశ్నించిన అధికారుల్ని, అడ్డుకునే ప్రతిపక్ష నాయకులపై రౌడీలను ఉసిగొలిపి దాడులకు దిగుతున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలు పెట్టి ఐదారు మీటర్ల లోతు తవ్వేస్తున్నాడు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ ఇసుక దోపిడీ, అనధికారిక తవ్వకాలతో ఇప్పటికే 20 మందికి పైగా సామాన్యులు ఆ గుంతల్లో పడి ప్రాణాలొదిలారు.

పచ్చదనానికి చిరునామాగా నిలిచే నియోజకవర్గాన్ని ఇసుక అక్రమ తవ్వకాలకు కేరాఫ్ అడ్రస్ చేశారు. మరో 50 రోజుల్లో ప్రభుత్వం మారిపోతుంది. తమ దోపిడీకి అవకాశం ఉండదు అనే భయంతో అందినంతా దోచుకునేలా రాత్రింబవళ్లు తవ్వకాలు జరుపుతున్నారు. ఎన్జీటీ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ తవ్వకాలు చేస్తుంటే.. స్థానిక అధికారులకు కనిపించడం లేదా? ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేవు. సీసీ కెమెరాల పర్యవేక్షణ లేదు. కనీసం బిల్లులు కూడా లేకుండా తవ్వేస్తున్నారు. అయినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం దుర్మార్గం. ప్రజలు నిలదీస్తున్నా, ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యే అరాచకాలకు త్వరలోనే ఫుల్ స్టాఫ్ పెడతాం. అనే ప్రజా సమస్యకు చరమగీతం పాడుతాం. అరాచకాన్ని అడ్డుకుని ప్రజలకు మెరుగైన పాలన ఎలా ఉంటుందో చూపిస్తామని వర్ల కుమార్ రాజా తెలిపారు.

# యరపతినేని అధ్యక్షతన సమీక్షా సమావేశం



**గురజాల (చైతన్యరథం):** నియోజవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అధ్యక్షతన గురజాల పట్టణానికి చెందిన నాయకులకు, క్లస్టర్ ఇన్చార్జీ, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలకు కుటుంబ సాధికార సారదులు, మరియు ఓటర్ వెరిఫికేషన్, బూత్‌లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఉన్న సమస్యల గురించి, పార్టీ బలోపేతానికి తీసుకో వాల్సిన చర్యల గురించి యరపతినేని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో యువనాయకులు యరపతినేని నిఖిల్, గురజాల పట్టణంలోని క్లస్టర్ ఇన్చార్జీ,యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీ సీనియర్ నాయకులు గుంటుపల్లి నాగేశ్వరరావు అంతక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు, గురజాల నియోజవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యరపతినేని శ్రీనివాసరావు తదితరులు

**TATA IPL 2024 SCHEDULE**

| MATCH | DATE | DAY | TIME (PM) | VENUE |
|---|---|---|---|---|
| CSK v RCB | 22 MAR | FRI | 6:30 | CHENNAI |
| PBKS v DC | 23 MAR | SAT | 2:30 | MOHALI |
| KKR v SRH | 23 MAR | SAT | 6:30 | KOLKATA |
| RR v LSG | 24 MAR | SUN | 2:30 | JAIPUR |
| GT v MI | 24 MAR | SUN | 6:30 | AHMEDABAD |
| RCB v PBKS | 25 MAR | MON | 6:30 | BENGALURU |
| CSK v GT | 26 MAR | TUE | 6:30 | CHENNAI |
| SRH v MI | 27 MAR | WED | 6:30 | HYDERABAD |
| RR v DC | 28 MAR | THU | 6:30 | JAIPUR |
| RCB v KKR | 29 MAR | FRI | 6:30 | BENGALURU |
| LSG v PBKS | 30 MAR | SAT | 6:30 | LUCKNOW |
| GT v SRH | 31 MAR | SUN | 2:30 | AHMEDABAD |
| DC v CSK | 31 MAR | SUN | 6:30 | VIZAG |
| MI v RR | 1 APR | MON | 6:30 | MUMBAI |
| RCB v LSG | 2 APR | TUE | 6:30 | BENGALURU |
| DC v KKR | 3 APR | WED | 6:30 | VIZAG |
| GT v PBKS | 4 APR | THU | 6:30 | AHMEDABAD |
| SRH v CSK | 5 APR | FRI | 6:30 | HYDERABAD |
| RR v RCB | 6 APR | SAT | 6:30 | JAIPUR |
| MI v DC | 7 APR | SUN | 2:30 | MUMBAI |
| LSG v GT | 7 APR | SUN | 6:30 | LUCKNOW |

# నేటి నుంచి ఐపీఎల్

## కొత్త రూల్స్ ప్రవేశపెట్టిన బీసీసీఐ




క్రికెట్ ప్రేమికులు ఎప్పుడెప్పుడు అని కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న ఐపీఎల్ 17వ సీజన్‌ను నేటి నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ లోనే చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడడంతో ఈ మ్యాచ్ పై భారీ హైప్ నెలకొంది. ఇప్పటికే ఈ మ్యాచ్ కోసం బెంగళూరు జట్టు చెన్నై చేరుకుంది. మరోవైపు సొంతగడ్డపై చెన్నై చెలరేగడానికి సిద్ధంగా ఉంది. ఇదిలా ఉంటే.. బీసీసీఐ కొత్త సీజన్‌లో కొత్త రూల్స్ ప్రవేశపెట్టింది.

### బౌలర్లకు ఫేవరేట్

ఈ సారి ఒకే ఓవర్‌లో రెండు బౌన్సర్లను అనుమతించనున్నారు. గత సీజన్ వరకు ఒక్క షార్ట్ బాల్ వేయడానికి మాత్రమే బౌలర్లకు అనుమతి ఉండేది. కానీ ఈ సారి గరిష్ఠంగా వాటిని రెండింటికి పెంచారు. ఈ నిబంధనను బీసీసీఐ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనే ప్రవేశపెట్టింది. ఈ రూల్ వల్ల బ్యాటు, బంతి మధ్య పోటీ ఆసక్తికరంగా సాగుతుంది.

### నో స్టాప్ క్లాక్

అలాగే స్టంపింగ్ అపీల్‌లో ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్ సలహాను కోరినప్పుడు ముందుగా క్యాచ్‌ను చెక్ చేసే రూల్ కొనసాగించనున్నారు. అయితే ఇది ఐసీసీ రూల్స్‌కు భిన్నంగా ఉంది. మరోవైపు ఐసీసీ తీసుకువచ్చిన స్టాప్ క్లాక్ రూల్‌ను ఈ ఐపీఎల్ సీజన్‌లో అమలు చేయొద్దని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. స్టాప్ క్లాక్ నిబంధన ప్రకారం ఫీల్డింగ్ జట్టు 60 సెకన్ల లోపు తదుపరి ఓవర్ వేయాలి. అలా జరగని పక్షంలో ఫీల్డింగ్ జట్టుకు అంపైర్లు రెండు సార్లు హెచ్చరిస్తాడు. ఆ తర్వాత అయిదు పరుగుల పెనాల్టీ విధిస్తాడు.

### స్మార్ట్ రిప్లే సిస్టమ్

వేగంగా కచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఈ సీజన్‌లో స్మార్ట్ రిప్లే సిస్టమ్ టెక్నాలజీ తీసుకురానున్నారు. దీని వల్ల టీవీ అంపైర్ నేరుగా హాక్ ఐ ఆపరేటర్స్ ద్వారా ఇన్‌పుట్స్ తీసుకుంటాడు. మైదానం చుట్టూ పెట్టే ఎనిమిది హైస్పీడ్ హాక్ ఐ కెమెరాల నుంచి బ్రాడ్ కాస్టర్ డైరెక్టర్‌తో సంబంధం లేకుండా రీప్లేలను టీవీ అంపైర్ పరిశీలించవచ్చు. దీంతో వేగంగా నిర్ణయాన్నివెల్లడించే అవకాశం ఉంటుంది. అంతకుముందు టీవీ అంపైర్‌కు కావాల్సిన యాంగిల్స్‌ను బ్రాడ్‌కాస్ట్ డైరెక్టర్‌ను కోరితేనే హాక్‌ఐ ఆపరేటర్స్ సాయం చేసేవారు.

## చెన్నై సూపర్ కింగ్స్ కొత్త సారథి రుతురాజ్



ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) అభిమానులకు బిగ్ షాక్. ఆ జట్టు సారథ్య బాధ్యతల నుంచి మహేంద్ర సింగ్ ధోనీ తప్పుకున్నాడు. దాంతో సీఎస్‌కే నూతన సారథిగా రుతురాజ్ గైక్వాడ్‌ను ఎంపిక చేసింది. ఈ విషయాన్ని చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ అధికారికంగా వెల్లడించింది.

మహేంద్ర సింగ్ ధోనీ తన సారథ్య బాధ్యతలను రుతురాజ్ గైక్వాడ్‌కు అందించాడని ప్రకటించింది. ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో ధోనీ ఈ నిర్ణయం తీసుకున్నాడని తెలిపింది. ఐపీఎల్ 2019 సీజన్ నుంచి చెన్నైకి ఆడుతున్న రుతురాజ్ గైక్వాడ్ ఇప్పటి వరకు 52 మ్యాచ్‌లు ఆడాడని తమ ప్రకటనలో ప్రస్తావించింది. ధోనీ అందుబాటులో ఉండే విషయంపై ఎలాంటి విషయాన్ని వెల్లడించలేదు. ఐపీఎల్ 2024 ట్రోఫీ ఫొటో షూట్‌లో 10 ఫ్రాంచైజీల కెప్టెన్లు పాల్గొన్నారు. ఈ ట్రోఫీ షూట్‌కు సంబంధించిన ఫొటోలను ఐపీఎల్ నిర్వాహకులు అభిమానులతో పంచుకున్నారు. ఇందులో ధోనీకి బదులు రుతురాజ్ గైక్వాడ్ పోజివ్వడంతో అంతా అవాక్కయ్యారు. ఆ వెంటనే ఐపీఎల్ నిర్వాహకులు ధోనీ తన సారథ్య బాధ్యతలను రుతురాజ్ గైక్వాడ్‌కు అప్పగించాడని వివరణ ఇచ్చారు. కొద్ది రోజుల క్రితమే కొత్త సీజన్‌లో కొత్త పాత్రలో కనిపించబోతున్నానని ధోనీ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశాడు. అందుకు తగ్గట్లుగానే అతను సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్నాడు.

# మిత్రుల కోసం బిర్యానీ చేసిన అజిత్



జీవితాన్ని అనుభవించడంలో అజిత్ తర్వాతే ఎవరైనా అంటున్నారు ఆయన అభిమానులు. నటుడిగా సినిమాలకు న్యాయం చేస్తూనే కుటుంబంతోనూ సరదాగా గడుపుతుంటారు. అలాగే ఆయనకు ట్రావెలింగ్ అంటే చాలా ఇష్టం. ఒక్కరే అడ్వెంచర్ టూర్స్ వేస్తుంటారు. అది కూడా వేల కిలోమీటర్లు ఆయన దగ్గరున్న స్పోర్ట్స్ బైక్స్ మీద. ఈ మధ్యనే అయన చెన్నై నుంచి నేపాల్ పరిసర ప్రాంతాలకు ఓ గైడ్ సాయంతో బైక్ టూర్ వేశారు. అలా ఆయనకు నచ్చింది చేస్తుంటారు అజిత్. తాజాగా వర్క్ లైఫ్ నుంచి కాస్త విరామం తీసుకున్నారు. ఫ్రీ టైమ్‌ను ఎంజాయ్ చేయడం కోసం తన స్నేహితులతో కలిసి కొన్నిరోజుల క్రితం మధ్యప్రదేశ్ వెళ్లారు. ఇందులో భాగంగా ఆయన గరిటె చేత పట్టారు. ఆరు బయట కిచెన్ ఏర్పాటు చేశారు. మిత్రులకోసం ప్రత్యేకంగా బిర్యానీ వండిపెట్టారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు "కుకింగ్‌లోనూ అజిత్ స్టైల్ కనిపిస్తుంది", "ఇలాంటి సీన్ సినిమాల్లో ఉంటే భలే ఉంటుంది. జీవితాన్ని అనుభవించడం, ఆస్వాదించడంలో ఆయన తర్వాతే ఎవరైనా" అని కామెంట్స్ చేస్తున్నారు.

గతేడాది 'తునివు'తో అలరించారు అజిత్. ఇందులో డార్క్ డెవిల్ పాత్రలో కనిపించారు. ప్రస్తుతం 'విదా ముయార్చీ' కోసం వర్క్ చేస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్నారు. త్రిష కథానాయిక. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుబాస్కరన్ నిర్మిస్తున్నారు. అజర్‌బైజాన్‌లో ఇటీవల కొంత షూట్ చేశారు. మధ్యప్రదేశ్ నుంచి వచ్చాక 'విదా ముయార్చీ' షూట్‌లో పాల్గొననున్నారు. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చేయనున్నారు అజిత్. ఇటీవల నిర్మాణ సంస్థ నుంచి ప్రకటన వచ్చింది.

## హనుమాన్‌పై శ్రీవిష్ణు ప్రశంసలు





ఈ ఏడాది బ్లాక్ బస్టర్ 'హనుమాన్'పై హీరో శ్రీ విష్ణు ప్రశంసలు కురిపించారు. తన తాజా చిత్రం 'ఓం భీమ్ బుష్' ప్రమోషన్‌లో పాల్గొన్న ఆయన 'హనుమాన్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

"సూపర్ హీరో కాన్సెప్ట్‌ని హనుమంతుడిపై చేయడం నాకు బాగా నచ్చింది. తక్కువ బడ్జెట్‌లో అద్భుతంగా చూపించారు. ప్రశాంత్ వర్మ, తేజ సజ్జా ఇద్దరూ నాకు మంచి స్నేహితులే. అందుకే వాళ్ల సినిమా సక్సెస్ అయినందుకు చాలా హ్యాపీగా ఫీలయ్యాను. సిక్స్ కొడితే అది ఊరు దాటి వెళ్లింది" అంటూ ప్రశంసలు కురిపించారు. ఇండస్ట్రీలోని మరికొందరు దర్శకుల గురించి మాట్లాడుతూ.. యానిమల్ తీసిన 'సందీప్ వంగా ఆత్మవిశ్వాసం నాకెంతో ఇష్టం. తను చెప్పాలనుకున్న విషయాన్ని కచ్చితంగా చూపిస్తారు. సలార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ హీరోని చూపించే విధానం బాగుంటుంది. కమర్షియల్ ఎలిమెంట్స్‌ను అద్భుతంగా చూపిస్తారు. వివేక్ ఆత్రేయ రచనాశైలి బాగుంటుంది. నేను ఇప్పటివరకు పనిచేసిన దర్శకుల్లో 'రాజ రాజ చోర' దర్శకుడు హసిత్ గోలి పనితీరు నచ్చుతుంది. ఆయన వండర్స్ క్రియేట్ చేస్తారు' అని చెప్పారు.

ఇక 'సామజవరగమన'తో నవ్వులు పూయించిన శ్రీ విష్ణు 'ఓం భీమ్ బుష్'తో మరోసారి అలరించేందుకు సిద్ధమయ్యారు. శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వంలో రూపొందిన చిత్రంలో రాహుల్ రామకృష్ణ, ప్రియదర్శి కీలకపాత్రల్లో కనిపించనున్నారు. మార్చి 22న ఇది విడుదల కానుంది. అన్నివర్గాల ప్రేక్షకులను అలరించేలా మూవీ తీర్చిదిద్దామని, ముఖ్యంగా ఎంటర్‌టైన్‌మెంట్ డబుల్ ఉంటుందని చిత్ర బృందం హామీ ఇచ్చింది.

## డూప్ లేకుండా చిరంజీవి...



మెగాస్టార్ చిరంజీవి.. తన డాన్సులతో ఫైట్‌లతో తెలుగు సినిమాని పరుగులు పెట్టించిన మగధీరుడు. నాలుగు దశాబ్దాల క్రితం ప్రారంభమయిన తన సినీ ప్రస్థానంలో ఎన్నో రికార్డులు సృష్టించాడు. సృష్టిస్తూనే ఉన్నాడు. ఇప్పుడు ఆ పనిలో భాగంగానే తన నయా మూవీ విశ్వంభర షూటింగ్‌లో ఉన్నాడు. అందులో జరిగిన ఒక సంఘటన ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

ప్రస్తుతం చిరు మీద పలు యాక్షన్ సన్నివేశాలని చిత్రీకరిస్తున్నారు. పూర్తిగా బురద నీటిలో జరుగుతున్న ఈ షూట్ లో చిరు ఎలాంటి డూప్ లేకుండా చేస్తున్నాడు. డూప్‌ని పెడదామని మేకర్స్ చెప్పినా కూడా చిరు నే చేస్తున్నాడు. ఆ యాక్షన్ సీన్స్ అన్ని కూడా రిస్క్‌తో కూడుకున్నవని తెలుస్తుంది. నిజానికి చాలా మంది హీరోలు రిస్కీ షాట్స్ చెయ్యరు. పైగా మేకర్స్ కూడా రిస్కీ షాట్స్ వల్ల హీరోలకి ఇబ్బంది కలుగుతుందేమోనని డూప్‌లకే మొగ్గు చూపుతారు. ఇక చిరు రిస్కీ షాట్స్ గురించి సోషల్ మీడియాలో ప్రసారమవడంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే చిరంజీవి కి ఇప్పుడు 60 ప్లస్. ఏది ఏమైనా ఈ వయసులో కూడా సినిమా పట్ల చిరుకి ఉన్న కమిట్ మెంట్‌ని అభినందించ దగ్గ విషయమే.

ఇక విశ్వంభరపై మెగా అభిమానుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. చిరు కూడా భోళాశంకర్ ఫ్లాప్‌తో ఈ సారి ఎలా అయినా హిట్ కొట్టాలనే పట్టుదలతో ఉన్నాడు. సోషియో ఫాంటసీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకుడు కాగా యువి క్రియేషన్స్ నిర్మిస్తుంది. ముగ్గురు హీరోయిన్‌లకి స్కోప్ ఉండగా త్రిష ఒక హీరోయిన్‌గా చేస్తుంది. 2025 జనవరి 10న మూవీ విడుదల కానుంది.

# 57 మందితో కాంగ్రెస్ మూడో జాబితా

### తెలంగాణ నుంచి ఐదుగురికి అవకాశం



ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు 57 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ పార్టీ మూడో జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలంగాణ నుంచి ఐదుగురికి చోటు దక్కింది. పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ, మల్కాజిగిరి - సునీతా మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్ - దానం నాగేందర్, చేవెళ్ల-రంజిత్ రెడ్డి, నాగర్‌కర్నూల్ - మల్లు రవిని అభ్యర్థులుగా ఖరారు చేసింది. అరుణాచల్ ప్రదేశ్, గుజరాత్, కర్ణాటక మహారాష్ట్ర, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిలోని కొన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. తెలంగాణకు సంబంధించి మొదటి జాబితాలో నాలుగు స్థానాలకు (జహీరాబాద్ - సురేశ్ కుమార్ షెట్కర్, నల్గొండ - కుందూరు రఘువీర్‌రెడ్డి, మహబూబ్‌నగర్- చల్లా వంశీచందర్‌రెడ్డి, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్) అభ్యర్థులను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఇంకా... ఖమ్మం, భువనగిరి, నిజామాబాద్, హైదరాబాద్, మెదక్, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు ప్రకటించిన మూడు జాబితాల్లో కాంగ్రెస్ 189 మంది అభ్యర్థులను ఖరారు చేసింది.

# ఎన్నికల బాండ్ల పూర్తి వివరాలు

# ఈసీకి అందించిన ఎస్‌బీఐ

### – సీరియల్ నంబర్లతో సహా అందజేత – సుప్రీంకోర్టులో అఫిడవిట్




ఢిల్లీ: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన మొత్తం సమాచారాన్ని ఎన్నికల కమిషన్‌కు అందజేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్‌బీఐ ఎలక్టోరల్ బాండ్ల వివరాలను సీరియల్ నంబర్లతో సహా ఈసీకి అప్పగించింది. సీరియల్ నంబర్లు బాండ్లను ఎన్‌క్యాష్ చేసిన పార్టీల వివరాలతో సరిపోల్చేందుకు సహాయపడనున్నది. త్వరలో ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో సమాచారాన్ని పబ్లిక్‌గా అప్‌డేట్ చేయనున్నది. ఈ మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. కోర్టులో ఇచ్చిన అఫిడవిట్‌లో ఎలక్టోరల్ బాండ్‌లకు సంబంధించిన అన్ని వివరాలను ఎస్‌బీఐ వెల్లడించింది. ఇంతకు ముందు ఎస్‌బీఐపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఎలక్టోరల్ బాండ్ల డేటాను మార్చి 21లోగా అందజేయాలని ఆదేశించింది. ఫిబ్రవరి 15న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. ఆల్ఫా న్యూమరిక్ నంబర్లతో సహా పూర్తి వివరాలను వెల్లడించాలని ఎస్‌బీఐని ఆదేశించింది.

ఎస్‌బీఐ అందించిన డేటాను వెబ్‌సైట్‌లో పబ్లిష్ చేయాలని ఈసీకి సూచించింది. ఆల్ఫా న్యూమరిక్, సీరియల్ నెంబర్స్ లేకపోవడంతో సుప్రీంకోర్టు బాండ్ల వివరాల వెల్లడిలో 'సెలక్టివ్' విధానాన్ని మానుకోవాలని.. ఈ నెల 21లోగా ఏ దాత, ఏ రాజకీయ పార్టీకి బాండ్ల రూపంలో ఎంత విరాళం ఇచ్చారనేది తెలియజేసే యునిక్ బాండ్ నంబర్లతో సహా ఈసీకి పూర్తి వివరాలు సమర్పించాల్సిందేనని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఎస్‌బీఐని ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత యునిక్ నంబర్లతో సహా అన్ని వివరాలు అందజేసినట్లుగా 21న సాయంత్రం 5 గంటల్లోగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించాలని ఎస్‌బీఐ ఎండీని ఆదేశించింది. వివరాలు అందిన వెంటనే వివరాలను అప్‌డేట్ చేయాలని ఈసీకి సూచించింది.

# బెంగళూర్‌కు నీటి కష్టాలు

### -హోలీ వేడుకలపై ఆంక్షలు

బెంగళూర్: బెంగళూరులో నీటి కష్టాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. నీటి సంక్షోభం కారణంగా తాగునీటిని కూడా సరఫరా చేయలేక వాటర్ బోర్డు చేతులెత్తేస్తోంది. దీంతో రెండు వారాలుగా బెంగళూరు వాసులు విలవిల్లాడిపోతున్నారు. రాష్ట్రంలో తీవ్ర నీటి కొరత ఉందని ఇప్పటికే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు. ఈ క్రమంలోనే హోలీ వేడుకలపై కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది. పూల్ పార్టీలు, రెయిన్ డ్యాన్స్‌లను నిషేధించింది. బోర్‌వెల్ నీటిని కూడా హోలీ వేడుకలకు వాడుకోవద్దని ఆదేశాలు ఇచ్చారు. వీటిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెంగళూరులో రోజుకు 2600 మిలియన్ లీటర్ల నీటి వినియోగం జరుగుతోంది. కానీ రోజుకు 2వేల మిలియన్ లీటర్ల నీటిని మాత్రమే సరఫరా చేయగలుగుతుంది. దీంతో రోజుకు ఆరు నుంచి 7 వందల లీటర్ల నీటి కొరత వస్తుంది. దీంతో నీటి వినియోగంపై ఆంక్షలు విధించింది. ఈ క్రమంలోనే హోలీ వేడుకలపై కర్ణాటక ప్రభుత్వం ఆంక్షలు విధించింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. హిందువుల పండుగపై ఆంక్షలు ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.



**ఐపీఎల్ మ్యాచ్‌కు నీటి కష్టాలు**

బెంగళూరులో ఐపీఎల్ మ్యాచ్‌లకు కూడా నీటి కష్టాలు తప్పడం లేదు. ఐపీఎల్ షెడ్యూల్‌లో భాగంగా మార్చి 25, మార్చి 29, ఏప్రిల్ 2న బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో రోజుకు 75 వేల లీటర్ల నీళ్లు స్టేడియానికి అవసరమని కర్ణాటక క్రికెట్ బోర్డు తెలిపింది. అయితే నీటి కొరత కారణంగా స్టేడియాన్ని తడిపేందుకు శుద్ధి చేసిన మురికి నీటిని వాడాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. స్టేడియాన్ని తడిపేందుకు మురికి నీటిని వాడాలన్న నిర్ణయంపై సర్వత్రా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

# కేంద్రానికి 'సుప్రీం' షాక్

### - ఫ్యాక్ట్ చెక్ యూనిట్ నోటిఫికేషన్‌పై స్టే



న్యూఢిల్లీ : ఫ్యాక్ట్ చెక్ యూనిట్ అమలు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ఐటీ (సవరణ) చట్టం కింద ఫ్యాక్ట్ చెక్ యూనిట్ నిబంధనలను అమలు చేయడానికి కేంద్రం బుధవారం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఐటీ సవరణ చట్టం 2023 నిబంధనలను సవాల్ చేస్తూ బాంబే హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే, ఈ పిటిషన్లపై విచారణ జరిపిన బాంబే హైకోర్టు స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయగా జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం బాంబే హైకోర్టు తీర్పును పక్కన పెట్టింది. అయితే, బాంబే హైకోర్టు ముందుకు వచ్చిన ప్రశ్నలను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం వదంతులు, తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకుండా వాటిని అరికట్టేందుకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పరిధిలో ఓ ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీన్ని సవాల్ చేస్తూ స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా, న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్ అండ్ డిజిటల్ అసోసియేషన్, అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మ్యాగజైన్స్ బాంబే హైకోర్టును ఆశ్రయించాయి. ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ఏర్పాటును అడ్డుకోవాలని కోరారు. ఐటీ సవరణ చట్టంలోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని, ప్రాథమిక హక్కుల ఉల్లంఘన పిటిషనర్లు వాదించారు. మీడియా స్వేచ్ఛకు విరుద్ధమని.. వార్తలను నిర్ణయించే అధికారం ప్రభుత్వం చేతుల్లోకి వెళ్తుందని ఎడిటర్స్ గిల్డ్ ఆందోళన వ్యక్తం చేసింది.

బాంబే హైకోర్టులోని ముగ్గురు న్యాయమూర్తులు జస్టిస్ జీఎస్ పటేల్, జస్టిస్ నీలా గోఖలే, జస్టిస్ చందూర్కర్ ధర్మాసనం ధర్మాసనం ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌ను నిషేధించడంపై ఏకాభిప్రాయానికి రాలేకపోయింది. యూనిట్ ఏర్పాటుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ప్రస్తుతం కేసు ఇంకా విచారణలో ఉండగా.. పిటిషన్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

ఈ విషయం సుప్రీంకోర్టుకు వెళ్లగా.. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పర్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం విచారణ జరిపి.. హైకోర్టు ఆదేశాలను పక్కనపెట్టింది.

# రైలు టిక్కెట్లు కొనడానికి కూడా మా దగ్గర డబ్బుల్లేవు: రాహుల్ గాంధీ

ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులు గురువారం ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ పార్టీని దెబ్బతీసేందుకే ప్రధాని మోదీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల వేళ డబ్బులేక పోవడంతో ప్రచారం చేయలేకపోతున్నామన్నారు. "కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి పాల్పడుతున్న నేరపూరిత చర్య ఇది. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. ఈ రోజుల్లో అకౌంట్లు పనిచేయకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో మీకు తెలుసు. ఎలాంటి లావాదేవీలు చేయలేని పరిస్థితి. ఎన్నికల వేళ ప్రచారం కోసం ప్రకటనలు ఇవ్వలేకపోతున్నాం. మా నేతలను ఎక్కడికీ పంపించలేకపోతున్నాం. విమాన ప్రయాణాలు పక్కనబెట్టండి.. కనీసం రైలు టికెట్లు కొనడానికీ మా వద్ద డబ్బుల్లేవ్" అని రాహుల్ గాంధీ తెలిపారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడం కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమని ఆయన దుయ్యబట్టారు. "ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం అనేదే లేకుండా పోయింది. అది అబద్ధంగా మారింది. దేశంలో 80శాతం ఓటర్లు మాకు మద్దతుగా ఉన్నారు. కానీ మేం రెండు రూపాయలు కూడా చెల్లించలేకపోతున్నాం. ఎన్నికల్లో పోరాడకుండా మా సామర్థ్యాన్ని అడ్డుకుంటున్నారు. దీనిపై ఈసీకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదు" అని కేంద్రంపై రాహుల్ మండిపడ్డారు.



**కాంగ్రెస్‌ను ఆర్థికంగా దెబ్బతీసేందుకే: సోనియా**

అంతకుముందు సోనియా గాంధీ మాట్లాడుతూ ప్రధానిపై విమర్శలు గుప్పించారు. "మా బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను బలవంతంగా లాగేసుకుంటున్నారు. కాంగ్రెస్‌ను ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధాని మోదీ వ్యవస్థీకృతంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఓవైపు ఎన్నికల బాండ్ల వ్యవహారం... మరోవైపు దేశంలోని ప్రధాన ప్రతిపక్షం ఆర్థిక లావాదేవీలపై దాడి జరుగుతోంది. ఇన్ని సవాళ్ల నడుమ ఎన్నికల్లో మేం సమర్థంగా ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం" అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ... లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగాలంటే తమ బ్యాంకు ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరారు. అభ్యర్థులకు ఇచ్చేందుకు డబ్బు లేదన్నారు. సమయం చూసి కాంగ్రెస్‌ను దెబ్బతీస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఎవరు లబ్ధి పొందారో దేశం మొత్తానికి తెలుసని మరో కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆరోపించారు. ఇది అత్యంత తీవ్రమైన అంశమని అన్నారు.

# బీజేపీ మూడో జాబితా విడుదల

### - చెన్నై సౌత్ నుంచి తమిళిసై పోటీ



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మూడో జాబితా విడుదల చేసింది. తమిళనాడు రాష్ట్రానికి చెందిన 9 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను గురువారం సాయంత్రం ఆ పార్టీ అధికారికంగా విడుదల చేసింది. తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ చెన్నై సౌత్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలో దిగనున్నట్లు జాబితాలో పేర్కొన్నారు. కోయంబత్తూరు నుంచి అన్నామలై, కన్యాకుమారి నుంచి రాధాకృష్ణన్, చెన్నై సెంట్రల్ నుంచి వినోజ్ పీ సెల్వం, వెల్లూరు నుంచి డాక్టర్ ఏసీ షణ్ముఖం, కృష్ణగిరి నుంచి సీ నరసింహా, నీలగిరి నుంచి డాక్టర్ ఎల్ మురుగన్, పెరంబలూరు నుంచి టీఆర్ పర్వేంధర్, తూత్తూకుడి నుంచి నైనార్ నరేంద్రన్ పోటీ చేయనున్నారు.

# అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో భాగమే

భారత భూభాగమైన అరుణాచల్‌ప్రదేశ్‌ను తమదే అంటున్న చైనా వైఖరిని అమెరికా తీవ్రంగా తప్పుబట్టింది. ఆ భూభాగం ఎప్పటికీ భారత్‌దేనని తేల్చి చెప్పింది. ఆ విషయాన్ని ఏకపక్షంగా మార్చడానికి చైనా చేసే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖ ప్రిన్సిపల్ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ బుధవారం వెల్లడించారు.

అరుణాచల్‌ప్రదేశ్‌పై గతకొన్నేళ్లుగా చైనా మొండి వాదనలు వినిపిస్తోంది. ఆ ప్రాంతం తమ భూభాగంలోనిదేనని ఇటీవల ఆ దేశ రక్షణ శాఖ అధికార ప్రతినిధి సీనియర్ కర్నల్ ఝూంగ్ షియాంగాంగ్ అసంబద్ధ వాదనలకు దిగారు. దీన్ని భారత్ దీటుగా తిప్పికొట్టింది. చైనా చేసిన ప్రకటన అసంబద్ధమైనదని, అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగమేనని మరోసారి స్పష్టం చేసింది. అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో అక్కడి పౌరులు ప్రయోజనం పొందుతూనే ఉంటారని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల మార్చ్ 9న ప్రధాని నరేంద్ర మోదీ అరుణాచల్ ప్రదేశ్‌లో 13,000 అడుగుల ఎత్తులో నిర్మించిన సేలా సొరంగ మార్గాన్ని జాతికి అంకితం చేశారు. ఇది వ్యూహాత్మక ప్రదేశమైన తవాన్గ్‌కు అనుసంధానం చేయడంతో సైనిక దళాలను సులభంగా తరలించేందుకు వీలు కలిగిస్తుంది. దీనిపై చైనా రక్షణ మంత్రిత్వ శాఖ అభ్యంతరం వ్యక్తంచేసింది. జాంగ్నాన్ తమదేని, సేలా సొరంగాన్ని భారత్ చట్టవిరుద్ధంగా స్థాపించిందంటూ రక్షణ శాఖ అధికార ప్రతినిధి సీనియర్ కల్నల్ జాంగ్ షియాగాంగ్ గత శుక్రవారం వ్యాఖ్యానించారు. అయితే దీనిపై భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. చైనా ప్రకటన అసంబద్ధమైనదని, అరుణాచల్ ఎప్పటికీ భారత్‌లో భాగమేనని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అరుణాచల్ భారత్‌లో అంతర్భాగంగా గుర్తిస్తున్నామని అమెరికా తాజాగా ప్రకటించింది.



- చైనాకు తెల్చి చెప్పిన అమెరికా




## అమెరికా వ్యాఖ్యలను ఖండించిన చైనా..

అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారతేనంటూ అమెరికా తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. దాన్ని మార్చడానికి చేసే ప్రయత్నాలను తాము వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొంది. అయితే ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చైనా తెలిపింది. తమ ఇరుదేశాల సరిహద్దు వివాదంతో వాషింగ్టన్‌కు ఎలాంటి సంబంధం లేదని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ స్పందించారు. "చైనా-భారత్ సరిహద్దుల డీలిమిటేషన్ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. జాంగ్నాన్ (అరుణాచలక్కు చైనా పేరు) ఎల్లప్పుడూ మా భూభాగమే. ఇది కాదనలేని వాస్తవం. ఇది మా రెండు దేశాల సరిహద్దు సమస్య. అమెరికాకు దీంతో ఎటువంటి సంబంధం లేదు. ఆ దేశం తన స్వార్థ భౌగోళిక రాజకీయ ప్రయోజనాల కోసం ఇతర దేశాల వివాదాలను రెచ్చగొట్టడం, ఉపయోగించుకోవడం అందరికీ తెలిసిందే" అని జియాన్ వ్యాఖ్యానించారు.

# పాక్‌లో బొగ్గు గనిలో ప్రమాదం

## 12 మంది మైనర్‌ల మృతి



పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. హర్నాయ్ జిల్లా జర్దాలో ప్రాంతంలోని బొగ్గు గని కూలిపోవడంతో 12 మంది మైనర్ బాలురు మరణించారు. మరో 8 మందిని అధికారులు రక్షించారు. రాత్రి సమయంలో గనిలో 20 మంది మైనర్లు ఉన్నారని, అయితే ఒక్క సారిగా మీథేన్ గ్యాస్ పేలిందని అధికారులు తెలిపారు. దీంతో గని కూలిపోయిందని వెల్లడించారు.

ఈ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్తీ స్పందించారు. వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారని 'జియో న్యూస్' తెలిపింది. దీంతో 12 మంది మైనర్ల మృతదేహాలను రెస్క్యూ సిబ్బంది వెలికి తీశారు. మరో 8 మందిని రక్షించారు.

గనిలో రాత్రి మీథేన్ వాయువు పేరుకుపోయిందని, దీంతో పేలుడు సంభవించిందని బలూచిస్థాన్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ మైన్స్ అబ్దుల్ ఘనీ బలోచ్ తెలిపారు. ప్రభుత్వ మైనింగ్ శాఖ, విపత్తు నిర్వహణ సంస్థ సహాయక చర్యలు పూర్తి చేశాయని, మొత్తం 12 మృతదేహాలను వెలికితీసి ఆసుపత్రికి తరలించామని తెలిపారు. అయితే పేలుడు సమయంలో గనిలో ఎంతమంది మైనర్లు ఉన్నారనే దానిపై భిన్న కథనాలు వెలువడ్డాయి. మొదట్లో కేవలం పది మంది మైనర్లు మాత్రమే ఉన్నారని భావించారు, తరువాత 18 మంది, చివరగా 20 అని తేలింది.

ఈ ఘటనపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులు, బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. జాతీయ అసెంబ్లీ స్పీకర్ సర్దార్ అయాజ్ సాదిక్, డిప్యూటీ స్పీకర్ సయ్యద్ గులాం ముస్తఫా షా కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

## అఫ్ఘానిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి.. ముగ్గురు మృతి, 12 మందికి గాయాలు

తాలిబన్ పాలిత దేశం ఆఫ్ఘానిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి జరిగింది. గురువారం ఉదయం కాందహార్ నగరంలో గుర్తు తెలియని వ్యక్తులు ఈ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు స్వదేశీయులు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రావిన్స్ అధికారులు వెల్లడించారు. గురువారం ఉదయం 8 గంటల సమయంలో కొందరు స్థానికులు తమ జీతాలను తీసుకునేందుకు సెంట్రల్ కాందహార్ నగరంలోని న్యూ కాబూల్ బ్యాంక్ బ్రాంచ్ వెలుపల వేచి ఉన్నట్లు తెలిపారు. వారిని లక్ష్యంగా చేసుకొని ఈ దాడికి పాల్పడినట్లు చెప్పారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా.. మరో 12 మంది గాయపడినట్లు చెప్పారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

# ఇటలీ ప్రధానికీ తప్పని డీప్‌ఫేక్ బెడద

- రూ.90 లక్షల పరువు నష్టం దావా



డీప్ ఫేక్ వీడియోలు బాధితులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. సామాన్యుల దగ్గర నుంచి సినీ, రాజకీయ ప్రముఖులు, దేశాధినేతల వరకు దీని బారిన పడుతున్నారు. తాజాగా ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనికి సైతం దీని ముప్పు తప్పలేదు. వీటిపై పోరాడేందుకు ఆమె ముందుకొచ్చారు. నిందితులపై పరువు నష్టం దావా వేసి న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు.

డీప్ ఫేక్ టెక్నాలజీ సాయంతో ఓ అసభ్య వీడియోను మెలోని ముఖంతో మార్ఫ్ చేశారు. ఇది ఆమె దృష్టికి రావటంతో దాదాపు రూ.90 లక్షల పరువు నష్టం దావా వేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు. వీడియోను 2022లో అమెరికా నుంచి ఓ అశ్లీల సైట్‌లోకి అప్లోడ్ చేసినట్లు గుర్తించారు. అప్పటికీ ఆమె ప్రధానిగా బాధ్యతలు స్వీకరించలేదు. వీడియో అప్లోడ్ చేయడానికి ఉపయోగించిన స్మార్ట్‌ఫోన్‌ను ట్రాక్ చేసి నిందితులను గుర్తించారు. 40 ఏళ్ల వ్యక్తితో పాటు, 73 ఏళ్ల అతడి తండ్రి ఈ దుశ్చర్యకు పాల్పడ్డట్లు తేల్చారు. వారిద్దరి ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ కేసులో కోర్టులో నడుస్తోంది. దీని విచారణలో భాగంగా ప్రధాని మెలోని కూడా కోర్టు హాజరు కావాల్సి ఉంది. జూలై 2న సార్డినియన్ నగరంలోని సస్సారిలోని కోర్టులో సాక్ష్యం చెప్పాల్సి ఉంది. డీప్ ఫేక్ చేసిన ఇద్దరు నిందితుల మీద మెలోనీ దావా వేశారు. అది కనుక నెగ్గితే వారిద్దరూ కలిసి మెలోనీకి లక్షల యూరోలు జరిమానాగా కట్టాల్సి ఉంటుంది. ఈ జరిమానా ద్వారా వచ్చిన మొత్తాన్ని తాను హింసకు గురైన మహిళలకు మద్దతుగా కలెక్ట్ చేస్తున్న నిధికి విరాళంగా ఇచ్చేస్తానని ప్రధాని మెలోనీ చెబుతున్నారు. ప్రధాని తరుపున గియులియా మారోంగియు అనే న్యాయవాది కేసును వాదిస్తున్నారు.

# స్టూడెంట్ వీసా నిబంధనలను కఠినతరం చేసిన ఆస్ట్రేలియా

విదేశీ విద్యార్థుల కోసం ఆస్ట్రేలియా ఈ వారం కఠినమైన వీసా నిబంధనలను అమలు చేయడం ప్రారంభించింది. ఎందుకంటే వలసలు మరోసారి రికార్డు స్థాయికి చేరుకున్నాయని అధికారిక డేటా చూపించింది. గ్రాడ్యుయేట్ వీసాల కోసం ఆంగ్ల భాష అవసరాలు పెరగనున్నాయి. నిబంధనలను ఉల్లంఘించి అంతర్జాతీయ విద్యార్థులను రిక్రూట్ చేసుకుంటే సంబంధిత అధికారులను సస్పెండ్ చేసే అధికారాన్ని ప్రభుత్వం కలిగి ఉంటుంది. ఈ వారాంతంలో చేపట్టనున్న చర్యలు వలస స్థాయిలను తగ్గిస్తాయి అని హోం వ్యవహారాల మంత్రి క్లేర్ ఓ'నీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా పని చేయడానికి ఆస్ట్రేలియాకు రావాలని చూస్తున్న అంతర్జాతీయ విద్యార్థులను మరింతగా అణిచివేసేందుకు "నిజమైన పరీక్ష" ప్రవేశపెట్టబడుతుంది. అయితే సందర్శకుల వీసాలపై షరతులు విధించబడతాయి. అంతర్జాతీయ విద్యార్థుల కోసం అనియంత్రిత పని గంటలతో సహా, మాజీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కోవిడ్ రాయితీలను మూసివేయడానికి గతంలో చర్యలు చేపట్టింది. రెండేళ్లలో వలస వచ్చే విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించే నిబంధనలను కఠినతరం చేస్తామని ఆ సమయంలో ప్రభుత్వం తెలిపింది. కోవిడ్-19 మహమ్మారి కఠినమైన సరిహద్దు నియంత్రణలను తీసుకువచ్చిన తర్వాత, విదేశీ విద్యార్థులను, కార్మికులను దాదాపు రెండేళ్లపాటు దూరంగా ఉంచింది. తర్వాత ఆస్ట్రేలియా తన వార్షిక వలస సంఖ్యలను 2022లో పెంచింది. కానీ విదేశీ కార్మికులు, విద్యార్థుల ఆకస్మిక ప్రవాహం ఇప్పటికే మార్కెట్‌పై ఒత్తిడిని పెంచింది. ఆస్ట్రేలియన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ గురువారం విడుదల చేసిన డేటా ప్రకారం సెప్టెంబర్ 30, 2023 నాటికి నికర ఇమ్మిగ్రేషన్ 60% పెరిగి రికార్డు స్థాయిలో 548,800కి చేరుకుంది. మొత్తంమీద, ఆస్ట్రేలియా జనాభా 2.5% పెరిగింది - ఇది రికార్డులో అత్యంత వేగవంతమైనది - గత సెప్టెంబరు నుండి సంవత్సరంలో 26.8 మిలియన్లకు చేరుకుంది అక్కడి జనాభా. భారతదేశం, చైనా, ఫిలిప్పీన్స్ నుండి విద్యార్థులచే




నడపబడుతున్న రికార్డు వలసలు - కార్మిక సరఫరాను విస్తరించాయి. వేతన ఒత్తిళ్లను నిరోధించాయి. సెప్టెంబరు నుండి ప్రభుత్వ తీసుకుంటున్న కఠిన చర్యల వలసలు తగ్గాయి. ఇటీవలి అంతర్జాతీయ విద్యార్థి వీసా మంజూరులు గత సంవత్సరంతో పోలిస్తే 35% తగ్గాయని ఓ'నీల్ చెప్పారు.

# ఎన్నికల్లో పంచటానికి
# డ్రగ్స్ దిగుమతి ?

## బ్రెజిల్ నుంచి విశాఖ వచ్చిన కంటైనర్ విశాఖ సీపోర్ట్ లో
## 25 వేల కేజీల డ్రగ్స్ స్వాధీనం
## వెయ్యి బ్యాగ్‌ల్లో డ్రగ్స్ తరలింపు
## ఇంటర్ పోల్ తో సీబీఐ ఆపరేషన్




## విశాఖలోనే ఓ ప్రైవేట్ కంపెనీపేరుతో డెలివరీ అడ్రస్